11164

ప్రబుద్ధాంధ్ర

విషయసూచిక



రాజా రామరాయలు

విషయసూచిక

విడినంచిక రెండు అణాలు

సంవత్సర చందా రూపాయి

౬ ౭

జూలై ౧౯౩౧

రాజమండ్రి

సంపాదకుడు

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

విరాళములు

సంవత్సర చందాదాలవల్ల మాత్రమే ప్రబుద్ధాంధ్రను నిర్వహించడం కష్టం. ఈసంగతి గమనించి ప్రబుద్ధాంధ్ర యెడల ఆదరం వున్న ఔదార్యవంతులు ఉత్సాహపూరితులై ఈ క్రింది విరాళాలు దయచేస్తున్నారు. ఈ నెలలో ప్రబుద్ధాంధ్రను సత్కరించినవారు.

౧ దివాన్ బహద్దరు, బండి శ్రీహరిరావునాయుడుగారు ఇన్‌స్పెక్టర్ జనరల్, రిజిస్ట్రేషన్సు	మదరాసు	౧౨-౦-౦
౨ ఒక విద్వాన్	మదరాసు	౫-౦-౦

మునిమాణిక్యం నరసింహారావుగారివి

కాంతం కథలు	౧	౦
నేనూ మాకాంతం	౦	౪
వక్రరేఖ	౧	౦

డా. లక్ష్మీనరసింహంగారివి

హృదయవిహంగము	౦	౪

నడింపల్లి జగన్నాథరావుగారివి

ఆంధ్రమహాసామ్రాజ్యము (సాదా)	౧	౪
క్యాలికో ఉత్తమప్రతి	౨	౬
Age of Mahabharata	1	0

చిలికాని సత్యనారాయణగారివి

జడగంటలు	౦	౬
రహస్యలేఖ	౦	౬
చక్రపాణి	౦	౬

మొసలికంటి సంజీవరావుగారివి

బక్సారుయుద్ధము చరిత్ర	౦	౧౨
ఔరంగజేబుపాదుషా	౦	౧౨
సింధుబాదుకథలు	౦	౫

ఆంధ్రరత్నగ్రంథమాలవారివి

సుందరి	౧	౦

లక్ష్మీకవచము

వలయుకోరిక లొసంగుటలో అమోఘము!



వలచిన కార్యసాఫల్య మొనగూర్చుటలో అద్భుతము!!

పరీక్షయందు తీర్గులు కౌదలంచిన విద్యార్థులకు ప్రత్యక్ష సరస్వతి. ఉద్యోగము లేక నల్లాడువారికిఁ బనిగల్పించుటయందును, కోర్టువ్యాజ్యములలో దగుల్కొని బాధపడువారిని గెల్పొందించుటయందును, దారిద్ర్యసాగరమునఁ గ్రుంగి దరిగానక దుంఖించువారిని లక్ష్మీప్రసన్నులుగా జేయుటయందును, గొప్పకల్పవృక్షము. సంతానములేక చింతించు దంపతులకు సంతానమొసంగి సంతోషవార్ధి నోలలాడించు చింతామణి, వేయేల? ఏ కోరికతో నీకవచమును ధరింతురో ఆకోరిక సమకూర్చుటకు నిలవేల్పు. ఈకవచము దైవోపాసకులచే బీజాక్షర సంయుక్తమై లక్ష్మీప్రతిమ నలరారునట్లుగా గల్పింపబడినది. దీనిని ధరించి, వలచిన సాఫల్యములు పొందినవార లొసగిన యోగ్యతా పత్రములను దీనిని ధరించవలసి వచ్చినప్పుడు మీరు చేయవలసిన పూజావిధానము లక్ష్మీ స్తోత్రము గల పాత్రము మీ అడ్రసు కవచముతో బంపబడును.

నోటు:—లక్ష్మీ ప్రతిమతోగూడి బీజాక్షర సంయుక్తమైన యీకవచము పంచలోహ నిర్మితమై మైలగాలిసోకిన బలము చెడకుండా యుండునటుల తాకేదాగామట్టి ధరించుటకు వీలుగానుండుటకు కొండీలతోను చక్కని పట్టుత్రాడుతోను సమర్పబడియున్నది. వెల రు ౧—౪—౦ మాత్రమే. డిటో వెండిది రు ౧—౧౨—౦

లక్ష్మీకవచనిలయం,

రాజమండ్రి.

నడింపల్లి వేంకటహనుమంతరావుగారివి

సాహసిక—నవల	౦	౧

సహదేవ సూర్యప్రకాశరావుగారివి

మునిమాపు	౦	౧౨
వకుళమాళ	౦	౧౨

శ్రీ. స్వర్ణవల్లిగారివి

వినోదశిల్పము	౧	౪

ఆంధ్రరత్నగ్రంథమాలవారివి

సుందరి	౧	౦

మద్దులపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

చతుర్దశమనుచరిత్ర	౦	౬
సుభాషితములు	౦	౧

పార్నంది రామశాస్త్రిగారివి

శ్రీమహాభారతవిమర్శ	౦	౬

రాయసం శేషగిరిరావుగారివి

కౌత్సమహావ్రాసా (నాటకం)	౦	౧౨

రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారివి

నాటకోపన్యాసములు	౦	౧౨

సాహితీ సమితివారివి

సఖి. మొదటిసంపుటం. నాలుగు సంచికలు. కాలికోబయిండు.	౩	౧౨

గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారివి

వోటు	౦	౧౦
మూర్ఖరాజు	౦	౪
నీతిధర్మము	౦	౪
సంపూర్ణస్వరాజ్యము	౦	౪
శ్రీరామచరిత్ర	౦	౬

ప్రపంచచరిత్ర (గ్రీసు)

మొదటి భాగము	౦	౬
రెండవ భాగము	౦	౬
మూడవ భాగము	౦	౬
నాలుగవ భాగము	అచ్చులోవున్నది	
అయిదవ భాగము	౦	౬
ఆరవ భాగము	౦	౬
ఏడవ భాగము	౦	౬
Neglected Emperorpoet	0	8
Spiritual Swadesi	1	0
Age of Vemana	0	6

వలయువారు. కలాభివర్ధనీ పరిషత్తు. కలబరగి వారి యింట్లో, ఇన్నీసుపేట రాజమండ్రి అని రాసికోవాలి.

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతము



జీవామృతము బలహీనతవలన జనించు రుగ్మతలను ఆటంకపరచి, దేహమునకు సంపూర్ణ ఆరోగ్యమును, రక్తవృద్ధి, నరములకు పటుత్వము, కండపుష్టిని, భీమబలమును, తేజస్సును, జ్ఞాపకశక్తిని వృద్ధిపరచును.

జీ వా మృ త ము

ఆరోగ్యమును పునఃప్రతిష్ఠింపగల ప్రాణదాత

బాలభాస్కర


బి డ్డ ల

లి వ ర్ & స్ప్లీ న్

వ్యాధులకును, ఇతర ఉదరసంబంధమైన వ్యాధులకు సిద్ధౌషధము.

వ్యాధుల వివరములు తెలిపిన మంచి సలహా లొసగబడును.

క్యాటలాగు కోరువారికి ఉచితము.



ఆ యు ర్వే దా శ్ర మ ము

పోస్టుబాక్సు 287, మదరాసు.

ఆధునికాంధ్రవాఙ్మయం—తరవాయి

నాళం కృష్ణారావుగారివి	రు.	అ.
...స-దినకులు	౦	౮
...లతరగలు	౦	౮
...గీతము	౦	౨
...పిడికెడి	౦	౨
ముద్దు	౦	౪
పూజాపుష్పమాలవారివి		
చాకిరేవు	౦	౮
బాష్పబిందువు	౦	౮
రావుసాహేబు గిడుగు రామమూర్తి పంతులుగారివి		
వ్యాససంగ్రహం	౩	౮
గద్య-చింతామణి	౧	౮
బాలకవిశరణ్యము	౧	౮
వ్యాసావళి	౧	౦
ఆంధ్రక విభిషక్కుల భాషాభేషజము	౧	౦
వ్యాసకుటీరంవారివి		
జన్మభూమి నాటిక	౦	౪
ప్రేమాజంలి—పంచమదంపతుల చరిత్రం	౦	౫
శుభోదయము	౦	౩

శ్రీ వివేకానంద సందేశము	౦	౨
సుగుణాకరము	౦	౧౪
తూలిక	౦	౧౦
ఆత్మజ్యోతి	౦	౮
సంధ్య	౦	౬
ఉన్నవ లక్ష్మీనారాయణగారివి		
నాయకురాలు	౧	౦
సంగీతనాపసాని	౦	౧
సోది	౦	౧
భావతరంగాలు	౦	౧
హరిజన నాటకము	౦	౧
వఝ్ఝల వేంకటేశ్వరకవిగారివి		
నాకాభంగము	౦	౧౨
గోల్కొండ పత్రికవారివి		
గోల్కొండకవుల సంచిక	౨	౦
ఉచ్ఛ్వల విషాదము	౦	౧౨
రెడ్డికులనిర్ణయచంద్రిక	౧	౪
సంఘోద్ధరణము	౦	౬
కర్నూలు రాజవంశావళి	౦	౨
రఘునాథ్	౦	౧౬

మారేమండ రామారావుగారివి		
భారతీయ విద్యాచరిత్రము	౦	౧౨
శ్రీమధ్వాచార్యులవారి చరిత్ర	౧	౦
భావరాజు వేంకటకృష్ణారావుగారివి		
విదేశయాత్రికులు—ప్రాచీనాంధ్రదేశము	౧	౪
కవితాసమితివారివి		
వైశాఖ—వారి కసంచిక	౧	౦
ఊర్మిళ—అపతనము నాటకం	౦	౧౨
ప్రథమ—ఖండకావ్యాలు	౦	౮
మాతృపూజ పద్యఖండాలు	౦	౪
స్థానాపతి రుక్మిణమ్మగారివి		
పూలమాల—ఖండకావ్యాలు	౦	౪
ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారివి		
వ్యాసావళి	౦	౯
కూచి నరసింహంగారివి		
ఆత్మసంయమము—అమితవిషయాసక్తి	౦	౬
అనుబంధము	౦	౩

కలాభివర్ధనీపరిషత్తు—ఇన్నిస్‌పేట—రాజమండ్రి

అత్యద్భుత శాస్త్రప్రయుక్త సంతాననిరోధక దివ్యౌషధములు

గర్భనిగ్రహవటి (రిజిష్టర్డు)

ఒక సంవత్సరము వరకు మాత్రమే గర్భము రాకుండ చేయును. 12 మాత్రల సీసా

వెల రు 2—0—0



గర్భనివారిణి (రిజిష్టర్డు)

శాశ్వతముగా గర్భము రాదు. 15 మాత్రల సీసాయున్ను 8 ఔన్సులమందును కలిసి

వెల రు 5—0—0

కొంత కాలమువరకు గర్భము ధరింపకుండ యుండవలెనను కోరికగలదా? లేక శాశ్వతముగా గర్భధారణములేక యుండు కోరిక గలదా?


ఎటులైనను, మావద్ద మంచి నమ్మకమైన మందులు గలవు. ఇవి శాస్త్రప్రయుక్తముగ తయారుచేయబడినవి. ఏమాత్రము అపాయములేదు. అమోఘముగా పనిచేయును. పెక్కుమంది వైద్యులు ఆమోదించియున్నారు.

అభిప్రాయములు.

(1) డా. ఏ. చటర్జి, L. M. S.:—గర్భనిగ్రహవటి, గర్భనివారిణి, సంతాననిరోధమునకు నమ్మకముగల అమోఘమైనట్టి ఔషధములు. ఇవి నిరపాయకరములు. కావున నేను వీనిని సిఫారసు చేయుచున్నాను

(2) సి. మహాదేవ మొదలియారు. సెక్రటరీ పరాసు మదరాసు:—ఏడేండ్లక్రిందట గర్భనివారిణిని నాభార్య సేవించినది. అమోఘముగా పనిచేసినది. దీనిని పలువురు బంధువులకు మిత్రులకు సిఫారసుచేసితిని. వారందరునుదీనిని వాడి యద్భుత శక్తిని వేనోళ్ల కొనియాడిరి.

ఆయుర్వేద భూషణ, పండిట్ కే. సుబ్రహ్మణ్యశాస్త్రి, ఏ. కే. ఏ. సి., 18 కలవచెట్టివీధి, చింతాద్రిపేట, మదరాసు.



సంపుటము ౬ రాజమహేంద్రవరము ౧౦ జూలై ౧౯౩౫ ౮ వ సంచిక

మా సోమశేఖరశర్మ

కోరి దగ్గరకు చేరి చెలిమిచేసుకోవలసినవారు లోకంలో చాలా కొందరే ఉంటారు. ఆ కొందరిలో ముందుగా చెప్పవలసినవాడు మా (మల్లంపల్లి) సోమశేఖరశర్మ.



పదేండ్లకు పూర్వం మూడోమారు ...న సర్వస్వరచనా నిర్వాహానికి మొదలుపెట్టినప్పుడు మాశర్మతో పరిచయం కలిగింది. ఆ పరిచయం క్రమంగా గట్టిపడి మంచి నేస్తం కుదిరింది ...తో. దానికి శర్మ సౌజన్యసౌహార్దాలే కారణం. శర్మతో అంత నేస్తం ...యడం ఎవరికయినా గర్వపడవలసిన ...యమే. అంతకుముందు కూడా ...ఖపరిచయం కొంచెం ఉండడంచేత ...ర్మ సౌజన్యసౌహార్దాలు కలవాడనీ, ...హాపాత్రుడనీ అప్పటికే తెలిసి ...ంది.

మా శర్మ పశ్చిమగోదావరిమండలంలో ఉండే మిను... చిలిపాడు అగ్రహారంలో పుట్టాడు. శర్మతలిదండ్రులు ...మాన్యకుటుంబంలోవారు. వారికి శర్మ తొలిచూలు ... ముగ్గురు చెల్లెండ్రకూ, ఒక తమ్మునికీ అన్న అయి ...చి పెన్నుచలవకలవాడనిపించుకొన్నాడు మాశర్మ. ...యిదుగురూ తలిదండ్రుల అన్యోన్యానురాగవల్లరి పూచిన క్రొందావిపూవులు ; ఆ సామాన్యకుటుంబానికి వరప్రసాదలబ్ధాలయిన బంగారుపండ్లు. వారు రూపగుణ సంపదలో ఒకరికొకరు తీసిపోయేవారు కారు కాని శర్మకు మాత్రం అన్నిట్లో పెద్దరికం లభించింది.

విశ్వవిద్యాలయంవాసన తగలకుండానే జీవనరంగంలో ప్రవేశించవలసి వచ్చింది మాశర్మకు, పాపం! విశ్వవిద్యాలయంలోనే ప్రవేశించి ఉంటే ఎంతవాడయ్యేవాడో మాశర్మ ఇంకా! పోనీ, అదీ మంచిదే అయింది మా శర్మకు.

ఆరోజుల్లో ఒకవైపున చరిత్రచతురాననులు చిలుకూరి వీరభద్రరావుగారు చెన్నపట్టంలో మకాముచేసి పరికరాలు సంపాదించుకొని ఆంధ్రుల చరిత్రరచనం సాగిస్తూ ఉండేవారు. ఇంకోవైపున కొమర్రాజు వెంకటలక్ష్మణరావు పంతులుగారు ఆంధ్రవిజ్ఞాన సర్వస్వాన్ని ప్రారంభించి అదేకదీక్షతో నడుపుతూ ఉండేవారు. మాశర్మ ఆంధ్రుడూ, ఆంధ్రదేశమూ, ఆంధ్రాభ్యుదయమూ అంటే చెవికోసుకొనేవాడు కావడంవల్ల ఆంధ్రాభ్యుదయంకోసం వీరిద్దరూ చేస్తూ ఉండే కార్యా

లను పసిపట్టినాడు; చెన్నపట్టంలోకి ఉరికినాడు; చరిత్ర చతురాననులతో పరిచయం సంపాదించుకొని ఆయనకు శిష్యుడయినాడు. ఆముందటనే లక్ష్మణరావుగారితోనూ పరిచయం కుదిరింది శర్మకు. శర్మకు వాఙ్మయకృషి చేయవలెననే ఉత్సాహం అంకురించడానికి అదే కారణం అయింది. విజ్ఞానసర్వస్వరచనతో సంబంధం ఏర్పడింది. నేడు శర్మ వద్దలో ఉండే విజ్ఞానభాండాగారం నిండుకోవడానికి అదే ప్రారంభము.

తాను ఆంధ్రుడయి పుట్టినందుకు ఆంధ్ర దేశానికి కూడా ప్రత్యేకంగా సేవచేయడం తన విధిగా భావించినాడు శర్మ. అది పత్రికాముఖంగా కాని సాధ్యం కాదని తెలుసుకొన్నాడు. అందుకని 'మాతృసేవ' 'ఆంధ్ర కేసరి' 'దేశమాత' పత్రికలతో సంబంధం కలిగించుకొని పని చేసినాడు; జాతీయ రాజకీయ సాంఘిక స్వాతంత్ర్యాన్ని చవిగొన్నాడు; దీనిలో కూడా దేశాభిమానమూ వృద్ధి పొందుతూ వచ్చింది శర్మకు; తెలుగుతనం, జాతీయమూ, సరళమూ అయిన రచన అలవడింది; మంచి సామెతలూ, జానపదాగు నుడికారములూ స్వాధీనం అయినవి.

వీరభద్రరావుగారి సాహచర్యంవల్ల ఆంధ్రదేశచరిత్ర అంటే మాశర్మకు అపరిమితమయిన అభిమానం కలిగింది. చరిత్రపరిశోధనా, శాసనపరిశోధనా సాగించాడు; ప్రాచీన శాసన లిపిని చక్కగా చదివి సరిగా అర్థం చేసుకో గలిగాడు. భిన్న భిన్న కాలముల శాసనాలను వేలకొలదిగా చదవడం వల్ల అందులో మంచి సామర్థ్యం లభించినది శర్మకు. లక్ష్మణరావుగారి కోరికవయిన మళ్ళా విజ్ఞాన సర్వస్వానికి సహాయ సంపాదకుడయినాడు శర్మ. ఆ సన్నిధానంలో సిద్ధహస్తుడయి లక్ష్మణరావుగారి ఆదరానికి మిక్కిలి పాత్రుడయినాడు.

ఆరోజులలో శర్మ లేపాకిచాయగా మాపాకచాయగా కనపడుతూ ఉండేవాడు. సహజమయిన సౌందర్యమూ, పసిపసలాడే యౌవనమూ అందానికి మెరుగులు దిద్దే తెలివీ, [illegible] వెన్నెల [illegible] మొగమూ ఒళ్ళు [illegible] ఉత్సాహమూ, ఎడతెగని కార్యదీక్షా, వినీతమయిన స్వభావమూ, అమాయికమయిన సౌహార్దమూ, క్షణక్షణమూ పెంపొందుతూ ఉండే విజ్ఞానమూ, అన్యోన్యానుకూల్యంతో శర్మయందు దట్టించే నెలకొని పోయినవి. నానాటికీ వానికి పెరుగుదలే కాని తరుగుదల లేదు. ఆదినాల్లోనే శర్మముఖపరిచయ భాగ్యం కలిగి ఉన్నది. ఆ గుణసంపద ఎవరినాకర్షించదు? ఆ సౌందర్యమెవరికన్నులకు విందు పెట్టదు? పురుషమోహనమయిన ఆ యాకృతిని ఎవరి హృదయము పిమ్ముకొని కౌగిలి నిలువ నురకలు వేయదు? మాశర్మ ఆతీరు నాటికీ నేటికీ ఒక్కటిగానే ఉన్నా ఒకవిశేషం మాత్రం లేకపోలేదు. హృదయంలో నానాటికీ పరిణామం అవుతూవుండే విజ్ఞానము శర్మ మొగమునకు ఎప్పటికప్పుడు క్రొత్తకాంతిని సంతరిస్తూ ఉంటుంది.

ఇంటిలోనే నడివయస్సులో ఉండే లక్ష్మణరావుగారు హఠాత్తుగా మృత్యువు పాలయినారు. అంతటితో విజ్ఞాన సర్వస్వం పడిపోయింది. దాంతో శర్మకలవయిన పిడుగు పడినట్లయింది; కొప్ప కూలిపోయినాడు; కాలుచివ్వని పలవించినాడు. లక్ష్మణరావుగారు లేని చెన్నపట్టంలో ఇక నిలువలేక పోయినాడు.

కాలక్రమాన ఆదుఃఖం ఆరిపోగా ఊరక కూరుచుండ లేక పోయినాడు శర్మ. శర్మవంటి వానికి అట్లా ఊరక కూరుచుండడం సాధ్యమా! 'జాతీయ సారస్వతనిలయం' స్థాపించాడు రాజమహేంద్రవరంలో. తనవీ, పరులవీ ఆంధ్రుల ప్రశస్తిని చాటే కొన్ని చక్కని పుస్తకాలను ప్రకటించాడు. సరిఅయిన సహాయం లేక అదికూడా సాగిందికాదు. ఉత్తిచేతిమూర లెన్నాళ్లు వేయవచ్చు?

తర్వాత 'లక్ష్మణరాయ వ్యాసావళి'ని ప్రకటించడానికి చెన్నపట్టం రావలసివచ్చింది శర్మకు. వచ్చాడు; ఆ గ్రంథాన్ని ప్రకటించాడు; తనకు ప్రాపకుడూ, మార్గదర్శకుడూ అయిన లక్ష్మణరావుగారి ఋణం తీర్చుకొన్నాడు. ఇప్పటికీ లక్ష్మణరావుగారి మాట ఎత్తితే మాశర్మ మనస్సు కలతపడిపోతుంది; కన్నులు వేడికన్నీటితో నిండిపోతవి. ఆపిదప ధనసహాయమూ, వాక్సహాయమూ లేకపోవడంచేత స్వగ్రామం చేరుకొని అక్కడ ఉండిపోయినాడు శర్మ.

జీవితరంగంలో ఈవిధంగా ఎన్ని మార్పులు జరుగుతూ వచ్చినా చరిత్ర పరిశోధనం మాత్రం నిరంతరంగా సాగి పోవచ్చాడు. రానురాను చరిత్ర పరిశోధనమే జీవిత పరమార్థంగా హత్తుకొనిపోయింది శర్మ హృదయంలో. అట్లా కావడం ఆంధ్రుల భాగ్యమేనని అనుకోక తప్పదు.

లక్ష్మణరావుగారి మృతితో ఆగిపోయి మూలపడి ఉండిన విజ్ఞాన సర్వస్వరచనను ఉద్ధరించి కొనసాగించడానికి ఇంతలో కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు పూనుకొన్నారు. తమ ప్రయత్నాన్ని నెరవేర్చడానికి లక్ష్మణరావుగారికి కుడిభుజంగా ఉండి విజ్ఞాన సర్వస్వాన్ని నడుపుతూవచ్చిన మా శర్మే సమర్థుడని తలచుకొన్నారు; ఆదరంతో పిలిపించారు శర్మను; విజ్ఞాన సర్వస్వరచనా నిర్వాహణకార్యం అప్పచెప్పారు ఆయనకి. శర్మకూడా సర్వశక్తులూ వినియోగించి నాగేశ్వరరావుపంతులుగారికి తనయందుండే విశ్వాసం నానాటికీ ప్రబలుతూ ఉండేటట్లు విజ్ఞాన సర్వస్వాన్ని నిర్వహిస్తూ ఉన్నాడు.

శర్మ ఏపనిచేస్తూ ఉండినా తనజీవిత పరమార్థం అయిన చరిత్ర పరిశోధనం మాత్రం ఏమరేవాడు కాడు. పరిశోధన కార్యంలో తన్మయతతో ఉండిపోయిన శర్మకు ఎన్ని తిండిలేని పగళ్లూ, ఎన్ని నిద్రలేని రాత్రులూ గడిచిపోయినవో లెక్కపెట్టి చెప్పగలవారెవరు! శర్మ నిరంతర పరిశోధన ఫలితములనేకములు శారద, రెడ్డిరాణి, భారతి, ఉగాదిసంచిక, సమదర్శిని మొదలయిన పత్రికలలో ప్రకటింపబడినవి. సుప్రసిద్ధములయిన ఆంగ్ల చారిత్రక పత్రికలు కూడ మా శర్మ వ్యాసాలను తలను దాల్చినవి. శర్మ చరిత్రవిజ్ఞానమూ, అందులో ఇమిడి ఉండే నూతన చరిత్రాంశాలూ, వాటి ప్రామాణ్యమూ ఖ్యాతిగన్న స్వదేశ విదేశ చరిత్ర పండితుల 'నౌరా' అనిపించినవి.

చరిత్ర చతురాననులు అప్పటికప్పుడే ఆంధ్రులచరిత్ర వ్రాసి, ముద్రించి, ప్రకటించి ఆంధ్రలోకానికి చరిత్రయందు అప్పటికి లేని అభిరుచిని పుట్టించారు. ఆచరిత్ర కేవలం నాది. అయినా, గట్టినిర్మాణానికి అది ఆగదు. అందుకు సరిపడే పరికరాలన్నీ ఆనాటికి సరిగా లభించినవి కావు. కాని అజ్ఞానాంధకారంలో తమ స్వరూపాన్నికూడ పోల్చుకో లేక పడియుండిన తమకు చరిత్రవిజ్ఞానజ్యోతిని సమకూర్చి స్వరూపాన్వేషణానికి అవకాశం కల్పించిన ఆచరిత్ర చతురాననులకు ఆంధ్రులు ఎల్లప్పుడూ చేమొగ్గి మ్రొక్కుతూ ఉండక తప్పదు.

తర్వాత తర్వాత, పరికరాలు యథేష్టంగా లభించే అవకాశం ఉన్నా వాటిని సేకరించుకొని చతురాననులు వేసిన పునాది పయిన నిర్మాణము చేయ పూనుకొనేవాళ్లెవళ్లూ లేకపోయిరా రాంధ్రులలో. కాని మాశర్మ దగ్గర కావలసినన్ని పరికరాలు ఉన్నవి. నిర్మాణ సామర్థ్యమూ ఉంది. సహాయ సంపత్తిలేక చేతులు ముడుచుకొని కూచున్నాడు. కూచోక ఏం చేస్తాడు! ఎప్పటికయినా సరే సరి అయిన ఆంధ్రుల చరిత్ర బయలు పడవలె నంటే, దానికి సర్వవిధాలా తగినవాడు మాశర్మే నని చెప్పడంలో అసత్యం ఇంతయినా లేదు. ఇంత చరిత్ర సామగ్రి సేకరించుకొన్నవా రాంధ్రులలో మరెవ్వరూ కనుపడడం లేదు. ఈసంగతి ఆంధ్రలోకం ఎరుగంది కాదు.

శర్మ కృషి చేసింది ఒక్క చరిత్ర విషయంలోనే కాదు అది ప్రధానవిషయంగా పెట్టుకొన్నాడు కాబట్టి దాంట్లో ఎక్కువ కృషి చేస్తున్నాడు కాని. ఆంధ్రవాఙ్మయంలోనూ మంచి కృషి చేశాడు. 'ఆంధ్రవీరులూ, దేశోద్ధారకులూ' అనే గ్రంథాలు వ్రాశాడు. శిల్పి కాకపోయినా శిల్ప తత్వాన్ని పరిశీలించగల సామర్థ్యం శర్మ కున్నది. శర్మ వెలయించిన 'అమరావతీస్తూపం' మొదలయిన రచనలు దానికి నిదర్శనాలు. ఆంధ్రునికీ, ఆంధ్రదేశానికీ అభ్యుదయాన్నీ, గౌరవాన్నీ తెచ్చే అన్ని విషయాల్లోనూ బాగా చేయి కలిపి తోలిపడ్డున నిలిచినాడు. మాశర్మకు ఆంధ్రుల ఉన్నతికి ఉపకరించే ఏ సంస్కారమయినా సరే మిక్కిలి ప్రియము. కాబట్టే అన్నిట్లోను మార్గదర్శకుడుగుడు కావలసిన సామర్థ్యాన్ని సంపాదించుకోవడానికి ఎడతెగని కృషి చేస్తూ ఉంటాడు.

వరుడు దేశాఖవాడయినా సరే బ్రాహ్మడయితే చాలు. వయస్సు మాత్రం యిరవై రెండేళ్లకు పైనీ, యిరవై ఆరేళ్లకు లోపునా వుండాలి.

వరుడు రెండో పెళ్లివాడయినా యిబ్బంది లేదు. అయితే: అలాంటి సందర్భంలో సంతానవంతుడుగా మాత్రం వుండకూడదు.

వరుడికి ఆస్తి వుంటే విశేషం లేదు. లేకపోతే విచారమున్నూ లేదు. ఉండడమే వస్తే వున్నదంతా ఆన వారికి కట్టిపెట్టేసి కట్టుగుడ్డలతో యిల్లరికం రావడానికి తయారుగా వుండాలి.

వరుడికి తగినంత చదువూ, చదువుకంటే జ్ఞానమూ, జ్ఞానంకంటే ప్రజ్ఞా అవసరం. ఆపైన చక్కదనం కూడా చాలా అవసరమే.

వరుడికి కట్నంగాని, జమీన్‌దారీమీదా, శశిమ్మాళ ఆస్తిమీదా వాక్కులు గాని యెంతమాత్రమూ యివ్వబడవు; కాని తమ అల్లుడిగారి సొంత సాదర్లకోసం, శ్రీరాజాబహద్దరువారు, ప్రతీనెలా కొంత సొమ్ము దయ చేయిస్తూ వుంటారు. అయితే: ఆమొత్తం నిర్ణయించే వారు మాత్రం శ్రీనాగరత్నమ్మగారే.

మార్చి యిరవై రెండోతేదీ సాయంత్రం బుధున లగ్నంలో వివాహం జరుగుతుంది.

ఇష్టమున్న యువకులు మార్చి వొకటో తేదీ వుదయం ౯-౧౦ గంటలమధ్య దేవిడీదగ్గిర హాజరు కావాలి. ఎనిమిదో తేదీ సాయంత్రం పదిగంటల దాకా కొల్లాయపేట దివాణంలో వుండాలి.

ఆనాటి సాయంత్రం భోజనా లయినాక, సకలపరివారమూ, బంధువులూ, మిత్రులూ, అతిథులూ బలిసివున్న నిండు కొలువులో, శ్రీరాజాబహద్దరువారు, వచ్చిన అభ్యర్థులలో నచ్చిన వొకరిని పిలిచి తమతో అర్థాసనంమీద కూచో పెట్టుకోడం రూపంగా వరనిర్ణయం వెల్లడిచేస్తారు.

శశిమ్మా అభ్యర్థులకు రానూ పోనూ ఖర్చులిచ్చి ఆరాత్రి రెళ్లకే సెలవు లిచ్చేస్తారు.

వచ్చినవారిలో యెవరూ నచ్చకపోతే శ్రీనాగరత్నమ్మగారు వరనిర్ణయంలో మరొకపద్ధతి అవలంబించగలరు.

అభ్యర్థులకు దేవిడీలోకి వచ్చేదాకా స్వాగతాది సత్కారా లేమీ జరగవు. వెళ్లిపోయేటప్పుడు సాగనంపులు కూడా దేవిడీదాకానే జరుగుతాయి.

వచ్చిన క్షణం మొదలు వెళ్లే క్షణందాకా అభ్యర్థులు దివాణం సొమ్ముతోనే అవసరాలు తీర్చుకోవాలి.

శ్రీరాజాబహద్దరువారిది గౌతమసగోత్రం.

రాజమండ్రి } ఇట్లు
౨౫—౨—౧౯౩౮ } దూర్వాసుల వెంకప్పయ్యనులు,
దివాన్.

తా॥ గ॥ కొల్లాయపేట దివాణం, రాజమండ్రిలో రెయిలురోడ్డున గోదావరిస్టేషనుకి మైలున్నరలో వుంది.

౨

ఆంధ్రపత్రిక ౨-౩-౩౮

కొల్లాయపేట రాజపుత్రి వివాహం

(మా ప్రత్యేక విలేఖకురాలు)

రాజమండ్రి, మార్చి ౧:—

ఉదయం తొమ్మిదిన్నర అయింది. తూర్పునుంచీ పడమటినుంచీ వచ్చే వుదయపురైళ్లన్నీ వెళ్లిపోయాయి. కానయితే, అప్పటి కప్పుడే యెండ కొంచెం చుర్రుమంటూనే వుంది. అయినా, పక్కని జలపూర్ణమైన పెద్ద తటాకమూ, చుట్టూ పూలమొక్కలూ, తీగలూ, చెట్లూ వుండడంవల్లా, పందిలిమీద తొలీనాడే కొత్త తాటాకులు వెయ్యవడ్డంవల్లా ఆప్రదేశం చల్లగానూ, రమణీయంగానూ కూడా వుంది.

దేవిడీకి యెదురుగా, యిరవై గజాలలో వున్న పందిట్లో వొకవేపున వొక కుషనుసీటూ, దానికి రెండు పక్కలా రెండు సామాన్యపు కుర్చీలూ, వెనక నాలుగైదు గజాలదూరంలో మూడు సోఫాలూ, వొక పేము కుర్చీ, యెదట రెండు సోఫాలూ, వాటిమధ్య వొక వెదురుకుర్చీ వెయ్యబడివున్నాయి. పందిటికీ రాజభవనం పోర్టికోకీ మధ్యవున్న గానుగచెట్టుక్రింద అయిదారు బల్లలూ, వాటిమీద బంధుమిత్రులూ వున్నారు.

మొట్టమొదట వొక శాలువమాత్రం కప్పుకుని వున్న దివాన్జీవారు వచ్చి పందిరిమధ్య నుంచున్నారు. తరవాత

కోవిడీపక్కని వున్న అతిథుల బంగళాలోనుంచి అయిదుగురు యువకులను తీసుకువచ్చి, తాణేదారుగారు, ఇద్దరిద్దర్ని వొక్కొక్క సోఫామీదా, వొకణ్ణి ఎదురుకుర్చీమీదా కూచోబెట్టారు.

ఇది జరిగిన వొక్క క్షణానికి పురోహితులవారు వేద మంత్రా లుచ్చరిస్తూ ముందు రాగా, శ్రీ రాజావారు రూపొందిన బ్రహ్మతేజస్సులా ప్రకాశిస్తూ వచ్చి తమను సీటుమీద ఆసీను లయినారు. వారిని చూడడంతోటే అభ్యర్థు లయిదుగురూ లేచినుంచున్నారు; కాని ఎదురు కుర్చీలో కూచున్న అభ్యర్థి మాత్రమే నమస్కారం చేశాడు. శ్రీ రాజాబహద్దరువారి వెనక రాణీసాహేబావారు దయచేసి వెనకవరసలోవున్న కుర్చీలో ఆసీను లయినారు. వారి వెనక, వరసగా నలుగురు యువతులూ, వారివెనక వొక దొరసానీ వచ్చి, అందరూ మూడు సోఫాలమీదా కూచున్నారు.

అప్పుడు దివాన్‌జీవారు అభ్యర్థులను చూసి "మీ రొక్కొక్కరే మీ విషయం చెప్పండి" అనగా మొదటి అభ్యర్థి యిలా చెప్పాడు.

"మాది కాకినాడ. మాయింటిపేరు మద్దూరివారు. మేము నలుగురం అన్నదమ్ములం. నేను మూడోవాణ్ణి. నాకింకా వివాహం కాలేదు. వయస్సు ఇరవైనాలుగేళ్లు. బి. ఏ. ఆనర్సు చివరి సంవత్సరం మద్రాసులో చదువుతున్నాను. మానాయనగారు సబ్‌జడ్జీ పని చేసి పెన్షను పుచ్చుకుని రెండేళ్లకిందట కాలంచేశారు. నా పేరు జగన్మోహన్"

ఇతను నల్లగా, పొట్టిగా, బొద్దుగా వున్నాడు. ఫ్రెంచి కటింగుమీసాలు. క్రాపు యెగదువ్వాడు. సూటు వేశాడు. కాని పంట్లాము వొదులుజంగాళంగా వుంది. వొకచేత టెన్నిస్‌బేటూ, వొకచేత హిందూపత్రికా వున్నాయి. చూపులు వెనకవరసలో వున్న యువతుల గాదనే వాలుతూ యేమిటో వెదుకుతున్నట్టున్నాయి.

రెండో అభ్యర్థి యిలా చెప్పాడు.

"మాది విశాఖపట్నం. మాయింటిపేరు కొత్తావారు. నాకు అన్నదమ్ములూ, అక్కచెల్లెళ్లూ లేదు. మానాయనగారు కలెక్టరు కచేరీలో వొక పెద్దగుమాస్తాగా వున్నారు. నావయస్సు ఇరవైఅయిదేళ్లు. ఇద్దరు భార్యలు పోయినారు. నేను బి. ఏ. బి. ఈడీ పరీక్షలలో నెగ్గి, ప్రస్తుతం మిషన్‌స్కూల్లో ఆక్టింగు చేస్తున్నాను. నాపేరు అప్పడు పంతులు"

ఇతను బక్కపలాచగా, పొడుగ్గా, నల్లగా వున్నాడు. మీసాలున్నాయి. క్రాపింగుమీద టర్కీటోపీ. కాళ్లకి ఆకుచెప్పులు. కా నాకిళ్లీ వేస్తాడు కాబోలు పళ్లు గారకట్టి వున్నాయి. చూపులు తరుచు దొరసానివేపుకీ, పురోహితునిమీదకీ సాగుతున్నాయి. రెండు కాళ్లూ వూగిసలాడిస్తూ సోఫాలో చేరబడికూచుని వున్నాడు.

ఎదురుకుర్చీలో కూచున్న మూడో అభ్యర్థి యిలా చెప్పాడు.

"మాది రామచంద్రపురం. మాయింటిపేరు పోతావారు. మానాయనగారు హైస్కూల్లో టీచరుగా వుంటూ రెండేళ్లకిందట చనిపోయారు. నాకు ఇద్దరు చెల్లెళ్లున్నారు. కాపరాలు చేసుకుంటున్నారు. స్కూలు ఫైనలుతో నాచదువు పూర్తి అయింది. ఆరుమాసాలు నౌకరీకోసం ప్రయత్నించి విఫలుణ్ణయి, మరో ఆరుమాసాలు బస్సు డ్రైవరుగావుండి నూటయాభై రూపాయలు సంపాదించుకొని, యాడాదినించి రాజమహేంద్రవరంలోనే సోడాషాపూ, కిళ్లీదుకాణమూ పెట్టుకుని పొట్ట పోసుకుంటున్నాను. పెళ్లిప్రయత్నంలో వుంటూ తమ ప్రకటన చూశాను. మూడు మాసాలకిందట మోటారు సైకిలు రైడింగులో నాలుగువందల రూపాయలూ, మరో వారంరోజులకి యీతపందెంలో నూరు రూపాయలూ గెల్చాను. వయస్సు ఇరవై రెండు దాటింది. పేరు రాజగోపాలశాస్త్రి. ప్రస్తుతం విద్వాన్ ఫైనలుకి తయారవుతున్నాను"

ఈమాటలు ఇతను నుంచుని చెప్పాడు. శరీరం దబ్బపండువన్నె. పొడుగూ కాకుండా, పొట్టీ కాకుండా, కొంచెం పుష్టిగా, చాలా చురుకైన చూపులతో—ఆకర్షించే రూపం. పంచె కట్టి, షర్టుమాత్రం తొడుక్కొని పైని కండువా కప్పుకుని వున్నాడు. చూపులు శ్రీరాజా

బహద్దరువారిమీద మాత్రమే నిలిచివున్నాయి. ఇతని వృత్తాంతం విని పురోహితుడు వులిక్కిపడ్డాడు. దివాన్‌జీ వారు ప్రభువుకేసి చూశారు. తక్కిన అభ్యర్థులు నలుగురూ వెటకారంగా చిరునవ్వు నవ్వారు. గానుగుచెట్టు కింద యేవో గుసగుసలు బయలుదేరాయి. ఠాణేదారు ముగం పక్కకి తిప్పుకుని చెయ్యి అడ్డం పెట్టుకున్నాడు. శ్రీరాణీసాహెబావారి కిన బొమ్మలు ముడిపడ్డాయి. యువతులు గతుక్కుమన్నారు.

రెండోసోఫాలో మొదట కూచున్న నాలుగో అభ్యర్థి యిలా చెప్పాడు.

"మాది బందరు. ఇంటిపేరు ప్రవావారు. మానాయనగారు ప్లీడరుగుమాస్తాగా వుంటూ కాలంచేశారు. నాకు సోదరసోదరీమణు లెవ్వరూ లేరు. మాకిల్లిగారు వ్యక్తిసత్యాగ్రహోద్యమంలో పనిచేసి ప్రస్తుతం శ్రీకృష్ణజన్మస్థానంలో వున్నారు. నామొదటి భార్య శ్రీకృష్ణజన్మస్థానంలో ప్రసవించి వైద్యసాహాయం తక్కువ కావడం వల్ల పిల్లతో కూడా కాలం చేసింది. ఫోర్తుఫారం చదువుతూ నేనునాన్‌కోఆపరేషన్‌లో పాఠశాలవిడిచిపెట్టాను. ప్రస్తుతం రాష్ట్రభాషావరీతులో నెగ్గి హిందీప్రచారం చేస్తున్నాను. మహాత్మాగాంధీగారు నాతో తరుచు వుత్తరప్రత్యుత్తరాలు జరుపుతూ వుంటారు. హిందీ సాహిత్యసమ్మేళనానికి నేను దక్షిణభారతప్రతినిధిని. వయస్సు—మొన్ననే యిరవైఆరోయేడు పూర్తి అయింది. నా పేరు ప్రస్తుతం రామ్‌చంద్"

ఇతను ఎర్రగా, లావుగా, పొడుగ్గా వున్నాడు. మీసాలు లేవు. కళ్లకి జోడూ, నెత్తిమీద గుజరాతీటోపీ, కద్దరులాల్చీమీద వేస్టుకోటూ, చేతిలో వొక హిందీ మాసపత్రికా—పుత్తిరి దేశీయుడులా వుంటాడు. పక్క జేబులోనుంచి బీడీలకట్ట తొంగిచూస్తోంది. చూపులు దొంగసాసిమీద చాలా తీవ్రంగా ముసురుకుంటున్నాయి. తన సంగతి చెప్పాటప్పు డితను వుపన్యాసం చెబుతూ వున్నట్టు కొద్దిపాటి ఆవేశమూ, ఆత్మవిశ్వాసమూ కనపరిచాడు.

అయిదో అభ్యర్థి యిలా చెప్పాడు.

"మాది ఏలూరు. ఇంటిపేరు యనమండ్రవారు. మా నాయనగారు నాచిన్నతనంలోనే స్వర్గస్థు లయినారు. నేను కవిని. దేశంలో నాతో పోల్చతగ్గ భావకవి మ[రి] లేడు. నేను రాసిన ఖండకావ్యాలు భారతం అంత గ్రంథ[ం] అవుతుంది. పద్యాలు చదవడానికి ప్రతీసభకీ నా[కు] ఆహ్వానాలు వస్తాయి. నాకు పదిపన్నెండుగురు శిష్యు[]లున్నారు. నాప్రణయలేఖలు చూసి టాగూరు గుండెలు బాదుకున్నాడు. నారచన లేకుండా తెనుగులో యెవరూ పత్రిక నడపలేరు. నోబుల్‌ప్రయిజుకోసం గ్రంథం వొక[టి] యింగ్లీషులో రాద్దామని వుంది. నాకు అన్నదమ్ములూ, అక్కచెల్లెళ్లూ వున్నారు; కాని వాళ్లకి సౌందర్యపిపా[స] లేకపోవడంవల్ల హోటల్లో భోజనం చేస్తూ నేను ప్రత్యే[]కంగా వొక రూములో వుంటున్నాను. నాపేరు ప్రస్తుత[ం] నవీనచంద్ర. నాగ్రంథం వొకటి మధుశలాటువులు అ[నే] పేరితో మొన్ననే ప్రకటించబడింది. అది భావకవిత్వా[ని]కి అంకితం అయింది. దాన్ని స్కూలుఫైనలుకి పాఠ్య[]గ్రంథంగా పెట్టించవలసిందని నాశిష్యు లందరూ వచ్చే నెలలో వైస్‌ఛాన్సలర్‌గారిదగ్గిరికి డిప్యుటేషను వెళ్లబో[]తున్నారు. వైస్‌ఛాన్సలరుగారు ఆమోదించారంటే డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షను అంగీకరించి అలా చేసితీరతాడు"

ఇతను పొడుగ్గా, సన్నంగా, నల్లగా వున్నాడు. [] జాలప్రావు. కళ్లకి జోడు. పట్టులాల్చీ. కాళ్లకి బర స్లిప్పర్లు. చేతిలో వుబికివున్న వొక ఫైలుంది. ఎప్పుడూ చిరునవ్వుతో వుండడానికి ప్రయత్నిస్తూవుంటాడు. [] చూపులతోనే గాని ఎవరినీ కళ్లువిప్పి బాగా చూడ[] సిజర్సుసిగరెట్టుపెట్టె జేబులో వుంది. దివాన్‌జీ[] ప్రశ్నకి యితను "చిన్నతనంలో అయింది పెళ్లి. ఆపి[] నేను ప్రేమించడం లేదు. దానికీ నాకూ సంబంధం లే[] కోర్టు ఎక్కి మనోవర్తి ఏర్పాటు చేశాను" అని బ[దు]చెప్పాడు.

ఠాణేదారుగారు ఈవాఙ్మూలా లన్నీ రాసు[] రాజాబహద్దరువారి చేతికిచ్చారు. అవి వుచ్చు[] వారు, వొక చీటీ ఠాణేదారుగారికి, వొక క[]

దివాన్‌జీవారికీ దయచేశారు. దివాన్‌జీవారు కవరు విప్పి అందులో వున్న నూరేసి రూపాయలనోట్లు అయిదు తీసి, వొక్కొక్కటి వొక్కొక్క అభ్యర్థి కిచ్చి, "ఇవి మీరిక్కడ వున్న వారం రోజులూ స్వేచ్ఛగా ఖర్చు పెట్టుకోవచ్చు. చాలకపోతే యింకా కావలసినంతా యిస్తాము. సొమ్మేమీ మీరు ముదరా యివ్వనక్కర లేదు; కాని మొనిమిదో తేదీ సాయంత్రం నాలుగుగంటలకు సరియైన జమాఖర్చుమాత్రం యివ్వాలి" అని చెప్పారు.

ఇంతలో తాణేదారుగారు, రాజాబహద్దరువా రిచ్చిన చీటీకి అయిదుప్రతులు తయారుచేసి, దివాన్‌జీవారి యింగితం కనిపెట్టి అభ్యర్థుల కయిదుగురికీ యిచ్చారు. వాటిలో వున్న విషయం యిదీ.

"జమీన్‌దార్లు శ్రద్ధ చెయ్యవలసిన విషయంయేమిటి?"

తరవాత శ్రీరాణీసాహేబావారు అంతఃపురంలోకీ, దొరసానీ, యువతులూ టెన్నిస్‌కోర్టుకి చేరివున్న క్లబ్బుభవనంలోకీ దయచేశారు. శ్రీరాజాబహద్దరువారు దివాన్‌జీవారితో యేదో మాట్లాడుతూ కటాకాన్ని చంకవేసుకుని కచ్చేరీలోకి వేంచేశారు. పురోహితులవారు గానుగుచెట్టు కిందికి వెళ్లి బంధుమిత్రవర్గంలో కొత్తలకు అంకురార్పణ చేశారు.

తరవాత, తాణేదారుగారు, అభ్యర్థులను పిలుచుకుని అతిథుల బంగళాకు దారితీశారు. వదిబారలు వెళ్లాక, ఆగకవి, "అయ్యా! ఆయువతులలో రాజపుత్రిక యెవరు?" అని అడగ్గా, తాణేదారుగారు, "మీరు ఆప్రశ్న వెయ్యకూడదు. వారిలో వొకామె మాత్రం రాజపుత్రి. వారు నలుగురూ వొక్క శిక్షణలో పెరిగారు. పైగా నలుగురూ రూపవతులు. ఈవారంరోజులలోనూ వారి అభిరుచులు కావలసినంతవరకూ మీకు తెలుస్తాయి. మీ అభిరుచులు వారికి తెలుస్తాయి. ఇందుకోనమే యిన్నివేశం యేర్పరచబడ్డది. వారిలో రాజపుత్రి యెవరైనా ఆమె మిమ్ము అంగీకరించేయెడల ఆమెని వివాహం చేసుకోడానికి మీరు సిద్ధపడి వుండాలి. అలా అంగీకరించలేనివారికి ఇక్కడ తావు లేదు" అని కచ్చితంగా సెలవిచ్చారు. దీనిమీద తతిమ్మావా రెవరూ ఏమీ ఆలోచనలో పడ్డట్టు లేదు; కాని భావకవి మాత్రం కొంచెం అసంతృప్తి పొందినట్టుంది.

వారి నక్కడ దిగబెట్టి తాణేదారుగారు వెడుతూ వెడుతూ "పదకొం డయేదాకా యువతులు క్లబ్బులో వార్తాపత్రికలు చదువుకుంటారు. శ్రీరాజాబహద్దరు వారు, కచేరీలో, గుమాస్తాలు నిన్న చేసిన పని తనిఖీ చేస్తారు. పదకొండుం బావుకి భోజనశాలలో గంట కొడతారు. వెంటనే అందరూ అక్కడ చేరుకుంటారు. నేను వచ్చి మిమ్మల్ని తీసుకువెడతాను సిద్ధంగా వుండండి" అని సెలవిచ్చారు.

౩

మధ్యాహ్నం భోజనాల దగ్గిర కాకినాడ, విశాఖపట్నం అభ్యర్థులు తమ విస్తళ్లూ పరిసరాలూ పశువుల కొట్టాలుగా తయారుచేశారు. వారు తిన్నదానికంటే పారేసిం దెక్కువ. పైగా వొకరు లొట్టలు వేసీ, వొకరు ధ్వనిచేసీ అందరికీ ఓరాకు పుట్టించారు. రాజమండ్రీ అభ్యర్థి తన కక్కరలేనిది వడ్డించనివ్వలేదు. వేయించుకున్నది దిగబెట్టలేదు. సామాన్యమైన వట్టుపంచె కట్టుకురావడం తప్ప అతను మరేమీ అసభ్యంగా ప్రవర్తించలేదు. బందరు అభ్యర్థి వరి అన్నం తినడం చాలా అసందర్భ మనీ, హిందూస్థానీలను చూసి నేర్చుకుని గోధుమరొట్టెలు పుచ్చుకోవా లనీ, గోధుమరొట్టెలు తినడంవల్లనే వారు మనకంటే నాగరికులుగా వున్నారనీ, వారి భాష హిందూదేశానికి జాతీయ—మాతృభాషగా వుండడానికి అర్హమైన దయిం దనీ, భోజనాల దగ్గిర హిందీ మాట్లాడుకుంటే ముక్తి కూడా వస్తుం దనీ, వాల్మీకీ, శ్రీరాముడూ, శ్రీకృష్ణుడూ హిందీలోనే మాట్లాడా రనీ, మతాన్ని పట్టి కూడా మనం హిందీ తప్పకుండా నేర్చుకోవా లనీ చిన్న వుపన్యాసం చేశాడు. భావకవి మెతుకులు చేతితో తాకీతాకకుండా, పెదవులు కదిపీకదపకుండా విస్తరంతా కోళ్లు కెక్కరించినట్టు కెక్కరిస్తూ సగంసగం తిని లేచాడు.

భోజనానంతరం తాసేదారుగారు తాంబూలాలు తీసుకురాగా కాకినాడ విశాఖపట్నం అభ్యర్థులు "బసలోకి తీసుకురండి" అంటూ చక్కాపోయారు. హిందీప్రచారకుడు "మనలో మనమాట. బరంపురం మసాలా యేమైనా వుందా లేదా" అని అడిగి, తాసేదారుగారు ముక్కుమీద వేలుపెట్టుకోగా చిన్న తాంబూలం చేత్తో పుచ్చుకుని వెళ్లిపోయాడు. భావకవి వొక్క యేలకివంకు మాత్రం తీసుకున్నాడు. కిల్లీలదుకాణదారు మాత్రం సావకాశంగా తాంబూలం వేసుకుని, తన వృత్తిని గురించిన తాసేదారుగారి సందేహాలు కొన్ని తీర్చి చక్కావెళ్లాడు.

మూడున్నరకి ఫలహారాలు. కాకినాడ అభ్యర్థి కాఫీ పుచ్చుకుంటూ కోపా, మార్బిలు టేబిలుమీద విడిచిపెట్టి ముక్కాచెక్కా చేసేశాడు. విశాఖపట్నం అభ్యర్థి పకోడీలలో వున్న పచ్చిమిరపకాయ ముక్కలు బల్లకిందికి తుబుకూ తుబుకూ వుమ్మేసి, కాఫీలో సగం బల్లమీద వొంపేశాడు. దుకాణదారు ఫలహారం నిమిషంలో పూర్తిచేసేశాడు. హిందీప్రచారకుడు "ఫలహారంలో నేరా చపాతీలు లేకపోవడం యేమీ బాగా లేదండీ" అంటూ, వులుకూ వులుకూ చూస్తూ, తీపి పుచ్చుకుని కాఫీ ఆస్వాదించి వెళ్లిపోయాడు. భావకవి, తీపి అయిన తరవాత వొక పకోడీ, కాస్త కాఫీ, మళ్లీ పకోడీ, మళ్లీ కాఫీ—ఇలాగ సగంసగం పుచ్చుకున్నాడు.

అయిదయింది. యువతులు నలుగురూ టెన్నిస్ ప్రారంభించారు. దొరసాని పక్కని కూచుని సలహాలు చెబుతోంది. భావకవి కలమూ నోటుబుక్కూ పుచ్చుకుని యువతులు తనకి కనబడేటట్టు కొంచెం దూరంగా వొక పూవుటేరంలో కూచున్నాడు. హిందీప్రచారకుడు దొరసానికేసి వొక్కమాటు తీవ్రంగా చూసి (పళ్లు కూడా కొంచెం కొరికాడనే నానమ్మకం) తటాకతీరానికి వెళ్లిపోయాడు. కాకినాడ అభ్యర్థి టెన్నిస్‌బాటు పుచ్చుకుని కోర్టుకి సమీపంగా వొక పక్కని కూచుని, బంతి తనవేపుకి వచ్చిన రెండుమూడు మాట్లూ పరిచారికలు పరిగెత్తుకుని వస్తూ వుండినా తానే కోర్టులోకి గిరవాటువేశాడు.' తరవాత వొక పరిచారిక వచ్చి "యిది స్త్రీలు ఆడుకొంటూవున్న చోటు. అవతలికి వెళ్లండి' అని చెప్పగా, ఏమీ సమాధానం చెప్పలేక బాటుతో టే జెయిలువేపుకి షికారు వెళ్లిపోయాడు. విశాఖపట్నం అభ్యర్థి గాఢనిద్రలోవున్నాడు. దుకాణదారు తన గదిలో యేదో పుస్తకం చూసుకుంటూ కూచున్నాడు.

రాత్రి భోజనాల వేళ అభ్యర్థుల కందరికీ వసారాలో వడ్డించారు. యువతులు నలుగురూ శ్రీరాజాబహద్దరు వారి యెదట కూచున్నారు.

౪

ఆంధ్రపత్రిక, మార్చి 3:-

రాజమండ్రి, మార్చి ౨:-

ఉదయం ఆరున్నర అయింది. శ్రీరాజాబహద్దరు వారు స్నానసంధ్యాద్యనుష్ఠానా లన్నీ మునిగించుకుని దివాన్‌జీవారితో మాట్లాడుతూ మేడమీద వసారాలో కూచున్నారు. దుకాణదారు యీతలాడుతూ తటాకంలో స్నానం చేస్తున్నాడు. కాకినాడ అభ్యర్థి తనకి వేన్నీళ్లు కావా లని తాసేదారుగారికి కబురుచేశాడు. విశాఖపట్నం అభ్యర్థీ, భావకవీ యింకట్లో మేలుకొనేటట్టు లేరు. హిందీప్రచారకుడు "నేను సబ్బులు బహిష్కరించాను. సున్నిపిండి పంపించండి" అని లోపలికి కబురు చేసి, పరిచారిక వచ్చిని సున్నిపిండి తెచ్చి యివ్వగా తెల్లపోతూ తటాకతీరాన కూచుని వున్నాడు.

8 గంటలకు వంటలక్క టిఫిన్ తీసుకురాగా దుకాణదారు గప్‌చిప్‌గా పుచ్చుకున్నాడు. కాకినాడ అభ్యర్థి "స్నానం తరవాత చేస్తాలెండి" అని తాసుకూడా వద్దాను. విశాఖపట్నం అభ్యర్థి పక్కమీదా లేడు, గాళాలోనూ లేడు. భావకవి "ఇడ్లీ యింత దళసరిగా వుందేం! సాంబారు చెయ్యడం చేతకాదూ! వుప్మా బంగాళాదుంప కూర లేకపోతే యేం బాగుంటుంది" అని విమర్శిస్తూ వంటలక్కని విసిగించి చివరికి "ఏదో — ఆకలి చావాలి కదా!" అంటూ సగంసగం పుచ్చుకు

న్నాడు. హిందీ ప్రచారకుడు మూడు కప్పులు కాఫీ మాత్రం పుచ్చుకున్నాడు.

భోజనాలవేళ : అభ్యర్థులను అతిథులలో కూచో బెట్టారు. కాకినాడ అభ్యర్థి ' ఇంగ్లీషులో యేదో గొణు క్కుంటూ భోంచేశాడు. భావకవి నిన్నటికంటేనూ తక్కువ తిని భోజనాలు సగంసగంలో వుండగా లేచిపో యాడు. విశాఖపట్నం అభ్యర్థికి ధ్వని యెక్కువయింది. హిందీప్రచారకుడు పులుసూ, చారూ తాకలేదు. పెరుగు కొని పాలు తెప్పించుకుని పోయించుకున్నాడు. దుకాణ దారు సావకాశంగా భోజనం చేసి అందరితోటీ సమా నంగా లేచాడు.

తాంబూలాల విషయం నిన్నటిలాగే జరిగింది. ఎవ రినీ బసలోకి పంపలేదు.

మధ్యాహ్నం మూడుగంటలకు దుకాణదారు పడు కుని ఏదో ఆలోచించుకుంటున్నాడు. తక్కిన నలుగురూ ... లో వున్నారు. వంటలక్క దుకాణదారుకి టిఫిన్ ... వెళ్ళిపోయింది. తక్కిన నలుగురూ నాలుగింటికి ... టిఫిన్ కోసం కబురు పంపి విఫలులై బజారుకి వెళ్లి ... రాత్రిభోజనాలకు గంట కొడుతూ వుండగా వచ్చారు. ఆరావడంలోనూ కాకినాడ అభ్యర్థీ, విశాఖ ...ం అభ్యర్థీ మోటారు సైకిలుమీద వచ్చారు. ...ప్రచారకుడు సైకిలుమీద వచ్చాడు. భావకవిని ...చేసి జట్కావాడు వెళ్లిపోయాడు. వారు నలుగురూ ...నాలు చెయ్యకుండానే భోజనానికి వెళ్లారు. దుకాణ ...రు స్నానం చేసే సిద్ధంగా వున్నాడు.

భోజనాలు — అభ్యర్థులను ఈపూట శ్రీ రాజాబహ ...వారి యెదట కూచోపెట్టారు. కాకినాడ అభ్యర్థిలో ...ర్పేమీ కనపడలేదు. విశాఖపట్నం అభ్యర్థి చారూ ...గా మాత్రమే పోసుకున్నాడు. హిందీప్రచారకుడు ...తో మాత్రమే తిన్నాడు. దుకాణదారు మామూ ...గా భోజనం చేశాడు.

భోజనాలు కాగానే కాకినాడ అభ్యర్థీ, విశాఖపట్నం అభ్యర్థీ మోటారుసైకిలుమీద సినీమాకి వెళ్ళి, పన్నెండు ...లవేళ వచ్చి తలుపులు తియ్యకపోగా ట్రావెలర్సు ...లాకు వెళ్లి పడుకున్నారు.

దొంసాని పియానో వాయిస్తుం దని కబురురాగా హిందీప్రచారకుడు మొగంపక్కకి తిప్పుకుని పళ్ళుకొరికి పోయి పడుకున్నాడు. భావకవి యువతు లెవరేనా పాడ తారా అని అడిగి, జవాబు రాకపోగా కవిత్వంలో కూడు న్నాడు. దుకాణదారుమాత్రం వెళ్ళి పాటపూర్తి అయ్యే దాకా కూచుని వచ్చాడు.

* * * *

ఆంధ్రపత్రిక. మార్చి ౪

రాజమండ్రి, మార్చి 3:—

ఉదయం యెనిమిదిన్నరఅయింది. శ్రీరాజాబహద్దరువారు పోర్టికోలో పడకకుర్చీ వేయించుకు కూచుని కాకినాడ అభ్యర్థికి కబురంపారు. సంభాషణలో అతను పెద్దలతో మాట్లాడ్డం యెరగనట్టు కనపడ్డాడు. తరవాత విశాఖ పట్నం అభ్యర్థి వచ్చి ఎకసెకసెకుగా జవాబులు చెప్పాడు. భావకవి శ్రీరాజాబహద్దరువారి ప్రశ్నలు ఆపు చేయించి, యీరెండురోజుల్లోనూ తాను రాసిన పద్యా లు గుక్కతిప్పుకోకుండా చదివి వినిపించి వెళ్ళిపోయాడు. అప్ప టికి పదిన్నర అవడంవల్ల తక్కినవారికి కబుర్లు రాలేదు.

భోజనాలు — శ్రీరాజాబహద్దరువారి యెదట వొకర్నీ, అతిథులలో యిద్దర్నీ, బంధువులలో యిద్దర్నీ కూచో పెట్టారు. ఏమీ మార్పులు కనపడలేదు.

తాంబూలాలు యథాప్రకారమే.

కాకినాడ, విశాఖపట్నం అభ్యర్థులు చీట్లాటలో కూచున్నారు. భావకవి నిద్రాముద్రితు డయినాడు. దుకాణదారు వార్తాపత్రిక పుచ్చుకోగా హిందీప్రచార కుడు వచ్చి హిందీ అవసర మని వుపన్యాసం చేశాడు.

* * * *

ఆంధ్రపత్రిక మార్చి ౫:—

రాజమండ్రీ మార్చి ౪:—

ఉదయం ఏడున్నర — తనకి ప్రతీపూటా టెన్నిస్ ఆట అలవాటనీ, అది లేకపోతే తోచ దనీ, ఎనిమిదో తేదీ సాయంత్రం దాకా కోర్టు తన స్వాధీనంలో వుంచ వలసిం దనీ కోరుతూ కాకినాడ అభ్యర్థి చీటీ రాశాడు. విశాఖపట్నం అభ్యర్థి తనతో ఆడతా డనీ, తాను

సొంతబాటు తెచ్చుకున్నా ననీ, విశాఖపట్నం అభ్యర్థి అద్దెబాటు తెచ్చుకున్నా డనీ అక నందు వుదహరించాడు. దానిమీద, శ్రీరాజాబహద్దరువారు, రాజపుత్రి అభిప్రాయం తెలుసుకుని "వుదయం యెనిమిదిన్నర మొదలు సాయంత్రం నాలుగుగంటలవరకూ కోర్టు స్వాధీనంలో వుంచుకోవచ్చు"నని జవాబు దయ చేశారు. వారిద్దరూ అందుకే ఆనందించి, యువతులు పదకొండు గంటలదాకా క్లబ్బులో వుంటారు కనక తమ ఆట వారు తప్పకుండా చూస్తా రనీ, దానివల్ల లాభం కలగవచ్చు ననీ కూడబలుక్కున్నారు. ఇంకో విశేషం కూడానూ. రాజపుత్రి, తమలో యెవర్ని పెళ్లి చేసుకుంటే వారు, రెండో వారిని దివానుగా వేసుకునే టట్టు వారు ఏర్పాటు చేసుకున్నా రని చూచాయగా తెలియవచ్చింది.

ఇవాళ శ్రీరాజాబహద్దరువారి వద్దనుంచి ముందు దుకాణదారుకి కబురు వచ్చింది. ఒక గంట మాట్లాడి అతను వచ్చెయ్యగా హిందీప్రచారకుడు వెళ్లాడు. గాంధిగారి హిందీసందేశాన్ని గురించి మధ్యమధ్య అతను చాలా దృఢంగా మాట్లాడాడు.

మధ్యాహ్నపు భోజనాదికం మామూలుగానే జరిగిపోయింది.

సాయంత్రం అయిదున్నర గంటలవేళ దుకాణదారూ, హిందీప్రచారకుడూ తటాకంలో స్నానాలు చేస్తున్నారు. అప్పుడు యువతులూ, దొరసానీ, అలా వెళుతూ అక్కడికి వచ్చారు. చెరువులో ధ్వజస్తంభందగ్గర తెల్ల తామరపువ్వులు నాలుగు చాలా పెద్దవివున్నాయి. యువతులలో ఒకామె యింగితం కనిపెట్టి దొరసాని "వాటిని తెచ్చి యివ్వగలరా!" అని అడగ్గా దుకాణదారు వెంటనే బయలుదేరాడు. హిందీప్రచారకుడు ఒక్క క్షణం కొరకొరచూసి వుత్తరక్షణంలో దుకాణదారు వెనకాల బయలుదేరాడు.

దుకాణదారు పువ్వులు అందుకని, తీసి, వెనక్కి, బయలుదేరాడు. అప్పటికి హిందీప్రచారకుడు అతన్ని కలుసుకున్నాడు. "పువ్వులు తేవలసిం దని యువతులు నాకన్నూ సెలవిచ్చారు; కనక రెండు పువ్వులు మీరు నాకివ్వాలి" అని అతను చెప్పగా దుకాణదారు బదులు చెప్పకుండా వొడ్డుకు యీదుకు రాసాగాడు. దాంతో మండిపడి హిందీప్రచారకుడు రెండుబారలలో మీదికి వచ్చి పువ్వులు వుళాక్కోబోగా దుకాణదారు చటుక్కున మునిగి వొడ్డున తేలి హిందీప్రచారకు డక్కడ యింకా కనిపెట్టుకునే వుండగా పువ్వులు దొరసాని కిచ్చాడు.

ఈసన్నివేశం చూసి యువతులు చప్పట్లు చరిచారు.

తరవాత హిందీ ప్రచారకుడు వొడ్డుకి వచ్చి కొంచెం దురుసుగా మాట్లాడగా దుకాణదారు పిడికిళ్లు బిగించి ఆవుద్ధృతం మాన్పించాడు.

౫

ఆంధ్రపత్రిక—మార్చి ౧౦.

రాజమండ్రి, మార్చి ౯:-

౫,౬,౭ తేదీలు విశేషాలేమీ లేవు. ఎనిమిదో తేదీ వుదయం, "యువతులు టెన్నిస్ ఆడేటప్పుడు చూడ్డానికి తనకి సెలవిప్పించవలసిం" దని కాకినాడ అభ్యర్థి కోరగా రాజాబహద్దరువారు వీలుపడ దని జవాబు దయ చేశారు.

భోజనాదికం మామూలే.

మధ్యాహ్నం నాలుగ్గంటలకు జమాఖర్చులూ, జవాబులూ దాఖలుచేసి అభ్యర్థులు ఫలితానికి ఎదురు చూస్తూ కూచున్నారు.

కాకినాడ అభ్యర్థి జమాఖర్చు.

జమ ౧౦౦-౦-౦.

ఖర్చు—మోటారుసైకిలు బాడగ	౨౩-౦-౦
పెట్రోలు	౯-౦-౦
మరమ్మత్తు	౫-౮-౦
సిగరెట్ డబ్బాలకు	౪-౦-౦
సినీమాలు	౩-౮-౦
చిల్లరలు—టిఫిన్ వగైరా	౨-౪-౬
ట్రావెలర్సు బంగాళాఅద్దె ౬ గంటలకు	౧-౦-౦
	౫౨-౪-

జవాబు— "జమీన్‌దార్లు రైతులను అదుపుఆజ్ఞలో వుంచుకోడానికి శ్రద్ధ చెయ్యాలి"

విశాఖపట్నం అభ్యర్థి జమాఖర్చులు—

జమ ౧౦౦—౦—౦.

ఖర్చు—మోటారుసైకిలు అద్దె (నగంవంతు)	౨౩—౦—౦
పెట్రోలు	౬—౦—౦
మరమ్మత్తులు	౬—౮—౦
టెన్నిస్‌బాటు అద్దె	౬—౦—౦
సిగరెట్‌డబ్బాలు	౫—౦—౦
సినీమాలు	౩—౮—౦
చిల్లరులు, టిఫిన్‌వగైరా	౬—౮—౦
ట్రావెలర్సు బంగళా అద్దె ౬ గంటలకు	౧—౦—౦
	౫౭—౮—౦

జవాబు—"జమీన్‌దార్లు జిల్లాబోర్డులు స్వాధీన పరుచుకోడానికి శ్రద్ధ చెయ్యాలి"

దుకాణదారు జమాఖర్చులు—

జమ ౧౦౦—౦—౦

ఖర్చు— ౦—౦—౦

జవాబు—"జమీన్‌దార్లు, డబ్బు ఖర్చుచెయ్యడంలో చాలా జాగ్రత్తగా వుండాలి. రైతులు శిస్తులు సక్రిగా చెల్లించగలగడానికి జలాధారాలు వగైరాల మరమ్మతు విషయంలో చాలా శ్రద్ధగా వుండాలి"

హిందీప్రచారకుడి జమాఖర్చులు

జమ ౧౦౦—౦—౦

ఖర్చు—అమాంబాపతులూ ౨౩—౦—౦

తా॥ క॥ మామగారు అల్లుణ్ణి సాదరు వివరాలు అడగడం ఉచితం కాదు.

జవాబు— "గాంధిమహాత్ముడు యుగపురుషుడు. ఆయన హిందూదేశానికి హిందీసందేశం యిచ్చారు. జమీన్‌దార్లు తమ రైతులకోసం పూరూరా హిందీ పాఠశాలలు నెలకొల్పి వారిని జాతీయ యోధులుగా తయారుచెయ్యాలి. హిందీప్రచారకులకు కాలేజీప్రొఫెసర్లతో సమానంగా జీతం యివ్వాలి"

భావకవి జమాఖర్చులు—

జమ ౧౦౦—౦—౦.

ఖర్చు— ౩౦—౮—౯

తా॥ క॥ దైనికసాదరు రాసిపెట్టుకోడం కవులకూ, రాజబంధువులకూ నామోషీ.

జవాబు—"పూర్వవాఙ్మయం అంతా వొట్టి తుక్కు. అందులో కథలు తప్ప కవిత్వం లేనేలేదు. ఇప్పటి జమీన్‌దార్లు భావకవులను పోషిస్తూ నవ్యసాహిత్యం తయారుచేయించాలి. ప్రతిమనిషీ ప్రణయముగ్ధుడయేటట్లు జమీన్‌దార్లు శ్రద్ధ చెయ్యాలి. అప్పుడు గాని యీ విశాలవిశ్వమానవకోటికి ముక్తి లేదు."

౬

రాత్రి తొమ్మిదిన్నర అయింది.

సభామండపంలో శ్రీ రాజాబహద్దరువారు సింహాసనం అలంకరించివున్నారు. శ్రీ రాణీసాహేబావారు పక్కని వొక వున్నతాసనం అలంకరించి వున్నారు. ఆమెకు కుడిదిక్కున దొరసానీ, యువతులూ వరసగా కూచుని వున్నారు. శ్రీ రాజాబహద్దరువారి యెడమవేపున బంధువులూ, మిత్రులూ, నగరంలోని పెద్దలు కొందరూ కూచున్నారు. దివాన్‌జీవారు సింహాసనానికి కిందుగా తమ కుర్చీలో వున్నారు. అభ్యర్థులు మొదటి బంతిలో వున్నారు. వారంతా చాలా ఆదుర్దాగా వున్నట్టు కనపడుతున్నారు. వారికి వొక పక్కగా తాణేదారుగారున్నారు. పరిచారికలూ, నౌకర్లూ చాలా అడావడిగా తిరుగుతూ ఆపనీ యీపనీ చూస్తున్నారు.

అప్పుడు శ్రీ రాజాబహద్దరువారి సెలవు పొంది దివాన్‌జీవారిలా సెలవిచ్చారు.

"శ్రీ రాజాబహద్దరువారు, తమ కొమార్తెగారే తమకు కుమారుడని భావించివున్నారు. కడుపున పుట్టిన బిడ్డ వుండగా ఆమె కేమీ లేకుండా చేసి, దత్తత అనే పేరితో యెక్కణ్ణుంచో వొకణ్ణి తెచ్చి కష్టార్జితం—ముప్ఫయిలక్షల రూపాయల ఆస్తి ధారపొయ్యడం శ్రీ వారికి మంచిదిగా కనపడలేదు. ఇదంతా తమ కొమా

త్రగారూ, ఆమె సంతానమూ అనుభవించా లని శ్రీవారి సంకల్పం. శ్రీరాణీసాహేబావారి వుద్దేశం కూడా యిదే.

అయితే శ్రీరాజపుత్రికి, అప్పటి పరిస్థితులను పట్టి ఎనిమిదో యేటనే వివాహం కావడమూ, అది నిష్ఫలం అయిపోవడమూ అందరూ యెరిగిన విషయాలే. వీరేశలింగం పంతులుగారి రచనలు చదవడంవల్లా, దానిమీద సొంతబుద్ధి వినియోగించడంవల్లా తరుణవితంతువులకు పునర్వివాహం చెయ్యడం చాలా అవసర మని శ్రీరాజా బహద్దరువారు పూర్తిగా నమ్మారు.

ఇది యిలా వుండగా: శ్రీరాజపుత్రిగారు వొక దొరసాని అదుపాజ్ఞల్లో వుండి విద్య నేర్వడంవల్ల ఆ స్త్రీనో, అందాన్నో మాత్రమే చూసి, స్త్రీ, పురుషుణ్ణి పెళ్లి చేసుకోగూడ దనీ, ఇప్పటి తెనుగు యువకు లనేకులు మేడిపళ్లు కాని పురుషశబ్దవాచ్యులు కారనీ—కనక, ప్రజ్ఞా, ప్రవర్తనా చూసి తమ ప్రేమకి పాత్రం కాదగిన వరుణ్ణి ఎన్నుకోవడం అవసర మనీ నిశ్చయించుకుని యిప్పు డమలుచెయ్యబడ్డ విధానం సూచించారు.

ఈవచ్చినవారిలో యెవరూ నచ్చకపోతే వారు మరో విధంగా ప్రయత్నం చెయ్యవలసిన అవసరం యేర్పడి వుండును; కాని అలాంటి వైషమ్యం యేమీ సంభవించలేదు. ఈవచ్చిన అయిదుగురిలోనూ ఆమెకు వొక యువకుడు నచ్చివున్నాడు. ఆయువకుణ్ణి, యిప్పుడు, శ్రీరాజాబహద్దరువారు, తమ అర్థాసనం దయచేసి తమ కందరికీ చూపించతలచివున్నారు."

ఇది వినేటప్పటికి అభ్యర్థులకు యీప్రపంచధోరణి యేమీ వున్నట్టు లేదు. రాజపుత్రి ప్రీతీ, రాజదంపతుల వుద్దేశమూ కూడా బ్రహ్మభేద్యంగా వుండడంవల్ల బంధువులూ, మిత్రులూ, తక్కినవారూ పరిపరివిధాల ఆలోచనలుపోతున్నారు.

శ్రీరాజాబహద్దరువారి యింగితం కనిపెట్టి దివాన్‌జీవారు వొకమాటు కాలింగుబెల్లు మోగించగా రాజబంధువులలో చేరిన యువతు లిద్దరు వెండిపళ్లెలలో వుంచుకుని పూలదండలు తెచ్చి సింహాసనానికి రెండువక్కలా నుంచున్నారు. ఒక నిమిషం ఆగి, దివాన్‌జీవారు, మరోమాటు గంట వాయించగా అలాంటి యువతులే మరియిద్దరు మంగళహారతులు పట్టుకువచ్చి అలాగే రెండువేవులా నుంచున్నారు.

అప్పుడు శ్రీరాజాబహద్దరువారు గంభీరంగా లేచి నుంచుని సభ అంతా వొక్కమాటు కలయచూసి "వోతా రాజగోపాలశాస్త్రి" అని పిలిచారు. వెంటనే దుకాణదారు లేచినుంచుని మోడ్పుకేలితో రాజాజ్ఞకోసం యెదురుచూడసాగాడు.

యువతులలో వొకావిడ సిగ్గుతో మొగం వంచుకోగా తక్కినవా రామెను మేలమాడారు. శ్రీరాణీసాహేబావారు అది చూసి చిరునవ్వు నవ్వారు.

అంతట శ్రీరాజాబహద్దరువారు అభ్యర్థులను సమీపించి, చెయ్యిపట్టుకు తీసుకువెళ్లి దుకాణదారుకి అర్థాసనం యిచ్చారు.

ఇది యిలా జరుగుతూ వుండగా తక్కిన అభ్యర్థులు మొదట బిక్కచచ్చి, తరవాత పౌరుషం తెచ్చుకుని, వెంటనే వెళ్లిపోడానికి లేచినుంచున్నారు; కాని యీలోపుగానే శ్రీరాణీసాహేబావారు తమ కొమార్తను సింహాసనం దగ్గిరికి తీసుకువచ్చి, శ్రీరాజాబహద్దరువారు లేచి పక్కకి వొసరిల్లగా సింహాసనంమీద దుకాణదారు పక్కన—కుడివేపున కూచోపెట్టడమూ, వధూవరులకు మొదటి వరసలో వున్న యువతులు పూలదండలు వెయ్యడమూ, రెండో వరసలో వున్న యువతులు మంగళహారతులిచ్చెయ్యడమూ వెంటవెంటనేజరిగిపోయాయి.

అప్పటికి తక్కిన అభ్యర్థులు పూచల్లాగ బయటికి వెళ్లిపోయారు. వెంటనే సభలో వున్నవా రందరూ కరతాళధ్వనులు చేశారు. అవి తిరస్కృతు లయిన అభ్యర్థుల శిరస్సులమీద పిడుగుపాట్లుగానూ, వధూవరుల శిరస్సులమీద పూలవర్షంగానూ, రాజదంపతుల ఔచిత్యానికి ప్రశంసలుగానూ సమంగా అన్వయించాయి.

స్టేజిమీద వేషధారి

కొడవటిగంటి కుటుంబరావుగారు

"సహజంగా నటించండి—కాని నటించకండి" అని ఒకానొక ఫిలిండైరెక్టరుగారు అమెరికాలో ఇంగ్లీషుభాషలో అన్నారట. యూరపులో మరో ఫిలిండైరెక్టరుగారు వారిభాషలో ఒక సలహాయిచ్చారట నటులకు. అసలవాను మనభాషలోకి తర్జుమాచేస్తే అదికూడా "సహజంగా నటించండి—కాని నటించకండి" అవుతుందిట. ఆ డైరెక్టరుగార్లు ఒకరితో ఒకరు సంప్రతించుకుని అన్నమాటకాదిది. ఇద్దరూ అనుభవంమీదమాత్రం అన్నమాటే. అటువంటప్పుడామాటను ఈకాలానికి నటులుమననం చేసుకోదగ్గ సూత్రంగా ప్రపంచం ఆమోదించవచ్చును. మనకాలానికది మంచిసలహాకింద అనేకమంది ఆమోదించారుకూడాను. ఇక మన దేశానికి మాత్రం ఎందుకుమంచిది కాకూడదూ?

ఈసూత్రమే చాలాస్పష్టంగానూ, సులభంగా జ్ఞాపకం పెట్టుకోదగినదిగానూ ఉంది కాని దీన్ని పూర్తిగా అర్థంచేసుకోటానికీ ఆచరణలో పెట్టటానికీ చాలా ప్రయత్నం అవసరం.

ఒకనటుడు ఒకప్రదర్శనంలో ఒకఘట్టంలో నవ్వవలసి వచ్చిందనుకుందాం. ఈప్రదర్శనం రిహార్సల్సు నేను కండక్టుచేస్తుంటే ఆఘట్టం వచ్చినప్పుడా నటుణ్ణి "సహజంగా నవ్వు—కాని నవ్వ నటించవద్దు" అంటాను. అప్పుడు నటుడేంచెయ్యాలి? నవ్వనటించకుండా ఎట్లా? సహజంగా నవ్వటంమాత్రం ఎట్లా? అసమయానికి దైవానుగ్రహంవల్ల కడుపు చెక్కలయ్యే నవ్వు వస్తుందా ఏమిటి? రాదు. ఇది చిక్కుగానే కనిపిస్తుంది, కాని నిజంగా ఇందులో చిక్కేమీలేదు. నాకుకావలసిందల్లా నటుడు నవ్వుతెచ్చుకుంటున్నట్టు కనపడకుండా సహజంగా నవ్వినట్టు కనపడటమే. చూచేవాడికి ఏమాత్రమూ పట్టివ్వకూడదు. ప్రేక్షకుడిలో విమర్శనాబుద్ధి పుట్టనిచ్చాడో, అనాటకంపాడే. నటుడు ప్రదర్శించే ఉద్రేకాలకు అతీతులైన అజాతి వేరేఉంటుంది. వాళ్ళు ముందుకుర్చీల్లో కూచుని ఎక్కడా "ఓహో!" "భేష్!" అనకుండా కలాలు చేతపట్టుకుని సనకల్యపరీక్ష చేస్తుంటారు. ప్రేక్షకుడికి వాళ్ళనుకరామనేబుద్ధి పుట్టనివ్వకూడదు స్టేజిమీది నటుడు. నాటకం బూటకమైతే అవునేమో కాని బూటకంగా కనపడకుండా ఉన్నంతవరకూ దానివిధి అదినెరవేరుస్తున్నట్టే.

ఉద్రేకాలను సహజంగా ప్రదర్శించటమే కదా, అదెంతపని అనుకోరాదు. ఎందుకంటే, సహజంగా నవ్వటమంటూ ఒకటిలేదు. నచ్చి నవ్వేవాళ్ళే కొందరు ఏడిచినట్టునవ్వుతారు. కొందరు సహజంగా ఏడుస్తుంటే చూసేవాళ్ళకు నవ్వురావటమూ కద్దు. కాని చిన్నిరకాలు ఏడిచినా నవ్వినా నవ్వు ఇట్టా ఉంటే సహజంగా ఉంటుందీ, ఏడుపిట్లాఉంటే సహజంగా ఉంటుందీ అని ఊహించే జ్ఞానం కళ చాలామందిలో ఉంది. దాన్ని ప్రదర్శించగల కళ నటుడిలో ఉంటుందని! ఆనటుడు కొన్ని కృత్రిమోపాయాలవల్ల సహజమైన ఉద్రేకాన్ని ప్రకటించ గలుగుతాడు.

కృత్రిమోపాయాలవల్ల ప్రకటించేది సహజమెట్లా అవుతుందని అనుమానం రావచ్చు. మనిషి జీవితమే కృత్రిమం అయిపోయింది. ఎవరో చక్కగా మేళవించి "అయ్యో, నాయనా! ఇక నన్నుంచి ...నవంట్రో!" అని ఏడిచే ఏడుపు సహజమనదని ఎవరూ అనరు. కాని అమనిషికది సహజమే అయిపోయింది. నవ్వుల్నూ ఉద్రేకాలనూ వాటిప్రకృతిని సహజమైనవాటినిగా మనం పరిగణించటానికి నప్పుకుంటున్నాం. కాని అదీఅనుమానించవలసిన సంగతే. అదంతా ఎట్లాఉన్నా కల్తీలేని సహజమైన ఉద్రేకం ఎట్లాఉంటుందనే సమస్యకూడా మనకురాదు. ఎందుకంటే నటుడిచేత ప్రకటించబడే ఉద్రేకం పాత్రకు సహజంగా ఉండటమే మనకు కావలసింది.

అట్లాఅయితే జీవితంలో అనేకమంది అసహజంగా ఉద్రేకాలను ప్రకటించినట్టే ఆపాత్రకూడా ప్రకటిస్తున్నట్టు భావించి నటుణ్ణి చాతయినట్టు నటించనివ్వరాదా అని అడగవచ్చును. దానికి సమాధానమేమిటంటే? అటువంటి పాత్రల ఉద్రేకాలతో ప్రేక్షకుడికి పనిలేదు. ఎవడు ఆగ్రహిస్తే తనకు నవ్వొస్తుందో వాణ్ణి స్టేజిమీద చూడటానికి ప్రేక్షకుడు అంగీకరించడు. అటువంటి పాత్ర డ్రామెటిక్ పర్పస్‌కు విరుద్ధంగా ఉంటుంది.

ఒక్కొక నటుడి మొహాన వివిధరసాలూ ఉపరసాలూ సులభంగా ఒప్పుతై. మరికొందరికి అద్దం ముందుచుకుని ఎడతెగని ప్రాక్టీసు చెయ్యటం తప్పనిసరి.

నటులలో నేడు చాలా గౌరవస్థానం పొందిన శ్రీ పెల్లూరు నాగరాజారావుగారు "రంగభూమి"లో కొన్ని కృత్రిమోపాయాలు సూచించారు. వివిధములైన రసాలను ప్రకటించటానికి. అసూచనల ఉపయోగాన్ని నేనుసంశయిస్తున్నాను. ఏచారిత్రాత్మక ప్రదర్శనమోజరిగి, అందులో ప్రతిపాత్రా క్రోధరసం చూపవలసి వచ్చి, ఒకరివెంట ఒకరు నటులు కనిబొమలు ముడిచి నోరుకొద్దిగా తెరిచి కిందిపెదవి కొద్దిగా లోపలికి లాగటం మొదలుపెడితే ఒకరి తరవాత ఒకరు నటులు మధ్యమావతిరాగం పాడుకొచ్చినట్టుంటుంది. నాగరాజారావుగారు నాట్యకళను నాట్యశాస్త్రం చెయ్యాలని ప్రయత్నిస్తున్నట్టు తోస్తుంది. నాలోకళ అనేదేఉండి అద్దంముందు కూచుంటే నామొహానికి ఈరసం ఒప్పుతుంది ఈరసం ఒప్పదని కనుక్కోలేనా? ముక్కుపుటా లెగరెయ్యకుండా కోపం చూపించగల నని నేను "తెలిసి" తృప్తిపడ్డ తరవాతనాకు ముక్కుపుటాలతో ఏంపని? క్రోధం ఒప్పనిమొహానికి అకాస్తపనీ చెయ్యగానే పని జరిగిపోవచ్చునేమో? పవరు తక్కువ టెలెస్కోపులోనించి చూస్తే ఒకటిగా కనపడే గోళం ఎక్కువ పవరుదాంతో చూడగానే రెండుగాకనబడ్డట్టు, దూరాన్నుంచి ఒకగీతల్లే కనపడ్డదిదగ్గిరకి అనుకొనుకుని ఉన్న రెండుగీతలల్లే కనపడ్డట్టు, ప్రేక్షకుడి దృష్టి కన్న నటుడి దృష్టి సూక్ష్మంగా చూడగలిగినప్పుడు, నటుడు తన భావప్రకటన సహజంగా ఉన్నదని తోచినప్పుడు ప్రేక్షకుడింకో విధంగా భావించటానికి వీల్లేదు.

ఇక నటుడు తీసుకున్న పాత్రయొక్క ప్రకృతికి (అప్రకృతిని అస్పష్టంగాగాని అసంపూర్ణంగాగాని సూచించటం నాటకరచయితయొక్క లోపమై ఉంటుంది) సహజంగా నటుడు భావప్రకటన చేస్తున్నాడో లేదో విమర్శకుడు నిర్ధారణచేస్తాడు. అందుచేతనే అతను నటుడు ప్రకటిస్తున్న ఉద్రేకప్రవాహంలోపడి కొట్టుకుని పోడు. ప్రవాహంలోపడి కొట్టుకుపొయ్యే కొలతబద్దతో లోతు కొలవటం అసంభవం కాదూ?

తెలుగుదేశంలో రాఘవాచార్యులుగారి భావప్రకటనలోపడి కొట్టుకుపోని కొలతబద్ద లేకపోయిందిగదా అని ఆశ్చర్యపడతాను. ఆచార్యులుగారి "రామదాసు" నేను చూసి చాలారోజులయింది.

ఈమధ్యవారా పాత్రను స్టేజిమీద ఎట్లాపోషిస్తున్నారో తెలీదు. కాని నాచిన్నతనంలో వారు "జైలుసీనులో" రకరకాల భావాలను మొహానతెప్పిస్తుంటే మరిచిపోయ్యేది నాబుద్ధి. వారు అకాలనైతేనేం. మరింతపెద్దవిషపేసి, తలఃదలించి "ఇదినా కబీరు కోసు—దయ్యము" అంటుంటే నాగుండెదడ్డరిల్లి పొయ్యేది. నాటకంలో రామదాసుయొక్క ప్రకృతి చాలా విపరీతంగా ఉంది. "శ్రీరాద్రాదిరఘురామభజనకు" అనేపద్యం మొదటనే (కబీరు సంపర్కం లేకపూర్వం) చదివిన గోపన్న, రామదాసై "మిమ్ము నిర్మించిన మేటిదేవుడు" అనేపద్యం చదువుతాడు, ఆతరవాత "సీత ధరాజాత" అనేపద్యం చదువుతాడు, ఆతరవాత జైలులో — ఏం పెస్తాడో రాఘవాచార్యులుగారు స్పష్టంగా చూపారు. ఆచార్యులుగారు ధరించదగ్గ పాత్రకాదది. కాని ధరించారు. ధరించినవారు జైలుసీనులో అంతగల్లంతు చెయ్యవలసిన అవసరం లేదనుకుంటాను. సామాన్యమానవులు మరణదండన విధింపబడి అట్లా చెయ్యటంలేదు. రామదాసువంటి భక్తులు కాకపోయినా అజాతికి చెందినవారు భగవత్ప్రసాదం కోసం ఎంతో ప్రశాంతితో ఎదురుచూస్తున్నారు. తాత్కాలికంగానే కానివ్వండి, ఉన్మత్తులల్లే ప్రవర్తించకుండా. నాటకంలో అట్లా రాసారే అనేది సమాధానం కాదు. ఆచార్యులుగారు కొన్నికొన్ని రంగాలు సృష్టించగలరు తమ అవసరం కొద్దీ. నిజమేమిటంటే ఆచార్యులుగారు విహార్గాలను గడ్డపారకలకింద కట్టేశారు. (అవి అట్లాగే తేలిపోయినై. చూడండి చిత్రం!) వారికి అసామాన్యమైన భావప్రకటనా శక్తి ఉంది. ప్రేక్షకులకు "అతి కృత్రిమంగా ఉందిరా" అనిపించకుండా వారు చాలాదూరం వెళ్లగలరు. వారిశక్తికి మంచి అవకాశం ఇచ్చే జైలుసీను కలనాటకం కనపడ్డది. ఆడేశారు. అంతే!

మార్లీన్ డీట్రిక్ అనే ఆవిడ నటించిన "డిజానర్డ్" అనే ఫిలిం చూశాను. అందులో ఆవిడ ధరించిన పాత్ర ఒక వేశ్య. తనవృత్తిలో ఏదో కార్యం చేస్తుంది. ఉరిశిక్ష విధిస్తారు. పూర్ణాడు ఉరితీయ్యబోతారు. నీకేం కావాలని అడుగుతారు. ఒక పియానో అడుగుతుంది. ఆ రాత్రంతా ఆవాద్యం మహోద్రేకంగా వాయించేస్తుంది. బహుశా అవాయింపుద్వారా ఆమనిషి మనస్సంచేస్తున్నది ప్రేక్షకులు గ్రహించవచ్చునే భావం కూడా ఉంటుందేమో. మొహాన ఏభావమూ లేదు. మరునటి ఉదయం కాల్చెయ్యటానికి బయటికి తీసుకొస్తారు. ఒకయువకుడు ఆవిడను ఒకచోట నిలబెడతాడు. ఏమాగా తుపాకులు తీసుకుని సిపాయీలు నిల్చుంటారు. ఆయువకుడు జేబురుమాలు ఎత్తగానే కాల్చెయ్యాలి. వాడు అది కిందపడేసి కన్నీరుకారుస్తాడు. ఈ మనిషి వాడిదగ్గరకి చూసి కిందపడ్డ జేబురుమాలుతో వాడికళ్లు తుడిచి రుమాలు వాడిచేతికిస్తుంది. మొహాన ఏ భావమూ లేదు.

ఈ కథ మార్లీన్ డీట్రిక్ స్వతంత్రించి తీసుకున్నది కాదు. ఆ పాత్రయొక్క ప్రకృతిని ఆవిడమార్పు చేసేటందుకు వీలులే[...] అటువంటి పిచ్చివేషాలు చెయ్యనీకుండా డైరెక్టరూ సినేరి[...] రాసేవాళ్ళూ కావలసినంతమంది ఉంటారు. ఆ పాత్ర నామె [...] షించగలదని ఇచ్చారు. ఆమె పోషించితీరాలి. మనవాళ్లు నాట[...] ఆడితే ఆపాత్రయొక్క ప్రకృతి ననుసరించి నటించాడా నటు[...] విచారిస్తాం. ఇక్కడ అదికాదు. నటుడి నటననుబట్టి పాత్రయొ[...]క్క ప్రకృతి ఊహించాలి. మన ముఖ్యమైననాటకాలన్ని [...] చేతా ఆడబడుతూండటం వల్ల ఆపాత్రలను గురించీ నాటకా[...] గురించీ రకరకాలుగా భావించటం జరుగుతున్నది. మనదేశా[...] కాపీరైట్లు లేవు; మంచినాటకా లెక్కచేసించి వస్తుప? నట[...] డబ్బుందికాని నాటకాల్లో లేదు.

కొందరు నటులు స్టేజిమీద ప్రవర్తించటం చూస్తే కూచిపూడి భాగోతానికీ నాటకాలకూ తెరలూ టిక్కెట్లూ మాత్రమే తేడా అనుకుంటున్నట్టు తోస్తుంది. ఈ రెంటి కెక్కువ[...]లతోనూ నా[...]డికి కొంతసంబంధం ఉంది. కూచిపూడి భాగవతుడు తన రంగస్థలమీద ఉన్నంతసేపూ ప్రేక్షకుడికే నటిస్తాడు. తను ధరించిన పాత్రయొక్క వ్యక్తిత్వాన్ని చూసేవాడిమీద ప్రసారం చేయటానికి [...] నాటకాల్లో అట్లా వీలులేదు. స్థానం నరసింహారావుగారు ప్రేక్షకులకోసం ఆవలించినాక, చిత్రాంగి ప్రేక్షకులను గుర్తించనా[...] చిత్రాంగి తన ప్రకృత్యనుసారం సంచరిస్తున్నప్పుడు నరసింహారావుగారు చెయ్యవలసిందేమిటి? ప్రేక్షకుల నాగరికతను గౌరవిం[...] నటుడు తనుధరించిన పాత్రను ప్రేక్షకుల కెంతదూరంలో ఉం[...]లో ఎరిగి మసులుకుంటాడు. ఏ చాకలివాడో మంగలివాడో [...]తంలో మనతో మర్యాదమీరిన సంభాషణను ఉపక్రమిస్తే ఎంతకో[...] వస్తుందో స్టేజిమీద చాకలి మంగలి పాత్రలు ప్రేక్షకులతో అ[...] ప్రసంగం చేస్తే అంత కోపమూ వస్తుంది. మనస్టేజిమీద నీచపా[...]లిటువంటిపనులు చెయ్యటం తగ్గినా నశించలేదు.

మరికొందరు నటులు కేవలం ప్రేక్షకులతో సంభాషణ చెయ్య[...]కపోయినప్పటికీ తమపాత్రలను ప్రేక్షకుల అభిరుచులకు విరుద్ధ[...] ప్రవర్తింపనిస్తారు. రామసింహుడు ఎంతదేశభక్తి కలవాడయి[...] చూసేవాళ్లకు అభ్యంతరం ఉండదు. సిగ్గుబిడియాలు లేకుండా దేశభక్తి ప్రేక్షకుల ఎదటపరిచి పెట్టితే అభ్యంతరం ఉండటాని[...] కారణం ఉంది. చూసేవాడి నాగరికతను గౌరవించినట్టే అతడి[...] నాళక్తినీ గౌరవించాలి. కథ చెప్పేటప్పుడు వినేవాణ్ణి పిల్ల[...] కన్న అన్యాయంగా చూసి చెప్పటానికి వీలయినదంతా చెబు[...] కూర్చుంటే ఎంత "అమడం"గా ఉంటుందో నటుడు తన నట[...] చూచేవాడికి కొంత కొంత సూచించి వదిలిపెట్టకపోతే అంత[...] కింద పరిణమిస్తుంది నాటకప్రదర్శనం. అది కూచిపూడి భా[...]తులు లెక్కచెయ్యరు. నటుడు లెక్కచెయ్యక వీలులేదు.

ఇటువంటివి స్వల్పవిషయాలే కాని ఎవరో ఒకరు గమని[...] వరకూ వాటిని గమనించని కొరత ఉండి తీరుతుంది.

హిందీవల్ల తెనుక్కి జరుగుతూ వున్న అపకారం

...ందీ వేరు, వుర్దూ వేరు" అంటే హిందీప్రచారకులూ హిందీ ...లూ వులిక్కిపడతారు. జెయిల్లో వున్నంతకాలమూ ప్రయత్న ...ర్వకంగా హిందీ నేర్చుకునీ కూడా గాంధిగారున్నూ రెండూ ...టే అంటున్నారు; కాని దీల్లో తాక్యం తప్ప మరేమీ లేదు. ...రేమన్నా హిందీ వేరు, వుర్దూ వేరు. దీని కింక తిరుగుదల ...దు.

నిజాని కీరెండూ వేరయితే మాకేమీ పోరిగేది లేదు. ఒకటయితే ...యాదిన్నీ లేదు; కాని హిందూదేశానికి సామాన్యభాష యేదీ ...నే ప్రశ్నమీద పెద్ద తగువు రేగివుంది.

మహమ్మదీయులు. మనదేశానికి సామాన్యభాషగా వుర్దూని ...ప్పతాము, హిందీని వొప్పుకో మని వివాదకి అంకురార్పణ ...సివున్నారు. ప్రస్తుతం వారింతకంటే యీవిషయంలో యెక్కువ ...ట్టాపెరు. సామాన్యభాషయొక్క అవసరం వచ్చినప్పుడు వారు ...ఇప్పట్టు పడతారు. ఈలోపుగా, వారు, జిన్నాగారి ౧౪ ...త్రా లను నెగ్గించుకోడంలోనే తమ శక్తిని కేంద్రీకరించుకుని ...న్నారు.

రాజ్యాంగరథాన్ని మన యిష్టంవచ్చినట్టు నడుపుకో డానికి తగిన ...కారం మనకి లభించేదాకా మనం దేన్నీ సామాన్యభాషగా ...చారంలో పెట్టలేము. అయితే; హిందీకి వుర్దూ పోటీ వొక ...ప్పు వూపీదే గాని పైపైని తేలిపోయేది కాదు. ఈసంగతి ...దూస్థానీలకీ, గాంధిగారికీ, కలేల్కరు ప్రభృతులకూ బాగా ...ను. ఉర్దూబాహుళ్యం లేని దక్షిణదేశంలో, యీలోపుగా, ...గ్రెస్సు సాయంతో హిందీని గృహభాషగా తయారు చేనేస్తే ...యం వచ్చినప్పుడు నాలుగుకోట్ల పైచిలుకు వున్న మనం కూడా ...తృభాష అనే అభిమానంతో హిందీపక్షంగా వుర్దూ నెదిరి ... ఈపన్ని వేశంకోసమే హిందూస్థానీలూ, గాంధిగారూ, ...వరులూ, ఇక్కడ యింత తొందరగా హిందీప్రచారం సాగి ...న్నారు.

కాని, "హిందీ వేరు, వుర్దూ వేరు" అనే వివాద యిక్కడా ...డా కాదు, చివరికి, లండనుదాకా పాకింది.

...ని చాలించుకుంటూ వున్న—కొత్తగా పనిలో ప్రవేశిస్తూ ... నేపాళరాజ్యపు మంత్రులను గౌరవించడానికి, డాక్టరు కతి ...గారి అధ్యక్షత కింద, లండను నందలి హిందూస్థాని స్పీకింగు ...నియనువా రొక విందు యేర్పాటు చేశారు. ఆసందర్భంలో ... తేజబహద్దరు సప్రూగారు ఈ వివాద సంగతే యెత్తుకున్నారు.

ఈ వార్త రూటరు ఇలా అందిస్తున్నాడు.

"భారతదేశమునందు రాష్ట్రభాష హిందీగా వుండవలెనా, ఉర్దూగా నుండవలెనా యను నిరర్థకవివాదమునకు సంతాపము తెలుపుచు, ఉర్దూవాఙ్మయాభివృద్ధికి హిందువులు గావించిన కృషిని సప్రూగారు వివరించిరి"

కొంచెం యోచించగలవారు, ఇక్కడ, సప్రూగారు, వుర్దూవే పుకి మొగ్గివుండడం గ్రహించే వుంటారు. ఒక సంవత్సరం కిందట సప్రూగారు అలహాబాదులో యీ విషయంమీదనే ప్రసంగిస్తూ, తాము, రాష్ట్రభాషగా వుర్దూని తప్ప హిందీని ఎంతమాత్రమూ వొప్పుకో మని కంఠోక్తిగా సెలవిచ్చారు.

లండనుసభలో విందు ఏర్పాటు చేసిన—

"హిందూస్థాని స్పీకింగు యూనియన్ అధ్యక్షు డగు సర్. అబ్దుల్ కాదరుగారు ముచ్చటించుచు హిందీవుర్దూ వివాదమును లేకుండజేయుటకే తమ యూనియన్ "హిందూస్థానీ స్పీకింగుయూనియ"నని పిలువబడుచుండె నని చెప్పెను"

ఆంధ్రపత్రిక (౧౪–౬–౩౯)

ఇక్కడ హిందీప్రచారం చేస్తూ వున్న హిందూస్థానీలూ, దక్షిణదేశీయులూ కూడా పూర్తిగా స్వార్థపరులు. హిందీ, వుర్దూ వొకటే అనీ, వేరయినా వుర్దూ సామాన్యభాష కాతే దనీ కానివ్వ మనీ వారు చెబితే యెవరూ నమ్మరన్న. ముందేది యెలా జరుగుతుందో యెవరూ చెప్పలేము. మహమ్మదీయులు పట్టుపట్టకే పోవాలి; గాని పడితే మాత్రం హిందువులు ఏవిషయమూ వారికి వ్యతిరేకంగా తీర్మానించి నడిపించలేరు. కోరరాని పధ్నాలుగు షరతులు పెట్టిన జిన్నాగారి సెలవు లేకుండా అసెంబ్లీలో అక్షర మేనా వుచ్చరించ లేకపోయిన కాంగ్రెస్సువారు మాత్రం అప్పు డేంచెయ్యగలరూ?

సమయం వచ్చినప్పుడు సామాన్యభాషగా యేది నిర్ధారణఅయితే దాన్నే మనం స్వీకరిద్దాము. చివరికి వుర్దూ ఏర్పాటయితే మాత్రం యిప్పుడు రివటలు వేస్తూవున్న హిందీ అప్పుడు వుప్పుగల్లుకి కూడా మారదు అప్పుడు హిందీభాషే నిర్ధారణ అవుతుందా, సంతోషమే. హిందీ మూడు మాసాల్లో వస్తుం దని హిందీప్రచారకులే చెబుతున్నారు.

సంపాదకుడు

రెవ్యూ నిమిత్తం పుస్తకాలు పంపేవారు ఈసంగతి గుర్తించకోరుతాము.

రెండు ప్రతులు వచ్చిన పుస్తకమే రెవ్యూ చెయ్యబడుతుంది. ఇతర్ల చేతకూడా రెవ్యూ చేయిస్తాము. ...టి సంగ్రహంలోనూ పునర్విమర్శలు ప్రకటించము. ఇందుకు అంగీకరించలేనివారు పుస్తకాలు పంపవద్దు.

సంపాదకుడు

రాజా రామరాయలు

(క్రీ. శ. ౧౭౪౬–౧౭౬౧)

మారేమండ రామారావుగారు. ఎం. ఏ. బి. ఈడీ

(మామిత్రులు రామారావు పంతులుగారు తమకు గుంటూరు హిందూకాలేజీలో లభించిన అధ్యాపకత్వం సందర్భంలో ప్రయాణపు తొందరలు తటస్థించడంవల్ల యీలేఖ సంక్షిప్తంగా పంపించారు. మరొకప్పు డిది వివరంగా (గ్రంథరూపంగా) ప్రకటిస్తాము. సంపాదకుడు)

ఈ రాజశేఖరుడు గద్వాల చినసోమభూపాలునికి పినతండ్రి. గద్వాల వారి ప్రాబల్యమును జూచి సహింపజాలక కర్నూలు నవాబు గారికి కర్నూలు సీమలోగల నాడగౌడగి హక్కులను రద్దుచేసి యంతటితో దృప్తినొందక గద్వాల రాజ్యములోని బోరవెల్లి దుర్గమును ముట్టడించెను. రాజా రామరాయడు బోరవెల్లిని యుక్తిచే స్వాధీనము జేసికొని నవాబు కుట్రకు ప్రతికృతిగ కర్నూలుదుర్గము నే ముట్టడింప నుంకించెను.

ఇంతలో నైజామునకు సామంతుడగు ఆర్కాటునవాబు మరణించెను. పిమ్మట నతనిపుత్రుడగు మహమ్మదాలీయును, మనుమడగు చందాసాహేబును సింహాసనమునకై తగవులాడజొచ్చిరి. ఈసందర్భమున నైజాము తనసామంతుల నందరను సమకూర్చి కర్ణాటకమునకు బంపెను. ఈసామంతులలో కర్నూలునవాబును, గద్వాలరామరాయలునుగూడ నుండిరి. ఆర్కాటు యుద్ధమునుండి నైజాము సేనలు మరలుచుండగా నైజాముసేనానాయకునికిని కర్నూలునవాబునకును కలహముద్భవించి వారొండొరులను జంపుకొనిరి. చేయునదిలేక రామరాయలు గద్వాలకు మరలెను.

ఈవార్తవిని నైజాము కర్నూలుదుర్గమునకు మరియొకపాలకుని నియమించెను. రామరాయలును పూర్వమువలెనే కర్నూలుసీమ నాడగౌడు మున్నగు నధికారములను సాగించుచుండెను. ఇంతలో పూర్వపుకర్నూలు నవాబు తమ్ముడగు రణమస్తుఖాను కర్నూలుపై దండెత్తివచ్చెను. ఈక్లిష్టపరిస్థితులను గనిమంది రామరాయలు లాభమును వశపరచుకొనెను. కొంతకాలమునకు పిమ్మట రామరాయలు వశమున నున్నంతకాలము నాదుర్గమును జయించుట యసాధ్యమని గ్రహించి రణమస్తుఖాను రాయలతో సంధిచేసికొన నిశ్చయించెను. ఇంతలో నైజాము కర్నూలుయొక్క నుపేక్షనహించెను. ఒకవంక రాయలు గద్వాలలో లేకుండుటవే నచటి రాజకార్యములకు భంగము కలుగజొచ్చెను. ఈకారణమువలన రామరాయలు పూర్వము వలెనే గద్వాలవారికి కర్నూలు మున్నగు సీమలలో నాడగౌడగి మున్నగుహక్కులను సాగనిచ్చినచో దుర్గమును స్వాధీనముజేసెదనని ఖాను రాయభారులకు జవాబిచ్చెను రణమస్తుఖా నిందుల కంగీకరించెను. అప్పుడు కర్నూలుదుర్గమును నప్పగించి రాయలు తనరాజధానికి మరలెను.

రాజారామరాయని కాలమున గద్వాలరాజ్య మనేకవిధముల వేరుగాంచెను. క్రీ. శ. ౧౭౬౧ లో తన యన్నకుమారుడగు చినసోమభూపతికి సురక్షితముగా గద్వాలరాజ్యమును వశముచేసి రామరాయలు కీర్తిశేషుడయ్యెను.

వ్యాఖ్యానములు

జయపురాధీశుని ఆవేదన

"ఆంధ్రదేశంలో సాహిత్యం లేదు. నన్నయభట్టు దగ్గరనుండి ఇప్పటివరకు తెలుగులో సాహిత్యము పుట్టలేదు. మరి వేయి సంవత్సరాలదాక తెనుగులో సాహిత్యం పుట్టు నవకాశం కనిపించడం లేదు. తెనుగులో నొకడు భారతం వ్రాస్తే అంతా భారతమే వ్రాస్తారు. రామాయణము వ్రాస్తే అంతా రామాయణమే వ్రాస్తారు. ఆంధ్రదేశంలో సాహిత్యం లేదని ధైర్యంగా చెబుతున్నాను. ఉన్న దని ఎవరూ నాయెదుట చెప్పలేరు"

విశాఖపట్నంలో, ఆంధ్రభారతీతీర్థవారి కోత్సవసభకి అధ్యక్షత వహించి, కార్యక్రమం ముగిసిన తరవాత శ్రీజయపురం మహారాజాలుంగారు సెల విచ్చిన మాట లివి.

ఈమాటల్లో వున్నంత చేవ ప్రపంచకంలో యెక్కడా, ఏ వస్తువులోనూ వుండదు. ఇంతకంటే తెనుగువాడి నెత్తిమీద పిడుగు పడితే నయం.

కాని వెనక్కి తిరిగి చూస్తే మాత్రం యిది అక్షరాలా నిజం. ఇందులో అతిశయోక్తి యేమీ లేదు.

మహారాజాలుంగారు సెలవిచ్చినట్టు మన పూర్వులు ఒక్క గ్రంథం యెందరెందరో తెనిగించారు. ఒకర్ని వొక రనుకరిస్తూ యెందరెందరో ప్రబంధాలు రాశారు.

ఎన్ని విధాల వెదకినా పురాణాలు—ప్రబంధాలు—వేద గ్రంథాలు—మరేమీ కనపడవు.

తన రామాయణం యిరవయ్యో శతాబ్దంలో కూడా యింత తెనిగిస్తా రని వాల్మీకి వూహించివుండడు. తన భారతానికి

...లో రెండు అనువాదాలు ఉంటాయని వ్యాసుడు కూడా అనుకుని ...ండడు.

ఇంతింత పెద్దగ్రంథాలకే యిన్నిన్ని ప్రతులు తీస్తూ వున్న ...నగుకవులు చిన్ని చిన్ని గ్రంథాల కెన్నెన్ని ప్రతులు తయారు ...స్తారో ఆగ్రంథకర్తల కేం తెలిసివుంటుంది!

ఇంతా చేస్తే—ఇప్పుడు, సొంతంగా చదివి జ్ఞానం సంపాదించు ...వా అని ప్రయత్నించే తెనుగువాడికి పనికివచ్చే గ్రంథం యేవిషయంలోనూ తెనుగులో లేదు.

"ఎంచేతా?" అని ఆలోచిస్తే, మొన్నటిదాకా అందరూ సంస్కృతా న్నాశ్రయించారు. నిన్నటిదాకా కొందరు ఇంగ్లీషుని ...శ్రయించారు. ఇవాళ కొందరు తెనుగుకంటే అధమస్థితిలో వున్న ...ందీవెంట పడుతున్నారు.

మొత్తానికప్పుడూ యిప్పుడూ కూడా తెనుగుభాషకు పుష్టి కలి...చా అని చూసినవారు లేరు.

ఎవరిదాకానో యెందుకూ? ఈమహారాజాలుంగారు మాత్రం ...యం చేశారూ?

మాడుగుల రాజాగా మాత్రమే వుండినప్పుడూ వీరు తెనుగులో ...ంథాలు రాశారు. కవులకు సాయం చేశారు. మహారాజ్యాధిపత్యం ...చ్చిన యిప్పుడూ రాస్తున్నారు. కవులను పోషిస్తున్నారు; కాని ...మహారాజాలుంగారి ద్వారా కూడా సాహిత్యంలో చేరతగ్గ ...ంథాలు పుట్టలేదు. ఇప్పుడున్నూ పుట్టడం లేదు.

మహారాజాలుంగారు ఎందరో ఆంధ్రీకరించిన మేఘసందేశమే ...ల్లి వొకరు తెనిగించగా దాన్ని కృతిపొందారు. బయటికి వచ్చా ...ప్పటికే రవ్వపాలయిన కవిసార్వభౌముని గ్రంథం వొకటి కృతి ...ందారు. ఇంకా అనేకగ్రంథాలు స్వీకరించారు. స్వీకరిస్తు...న్నారు. చివరికి గాలి కెగిరిపోయే ఆశుకవిత్వానికి వెయ్యిన్నూట ...వార్లిచ్చారు. విచక్షణ చూపకుండా— సాహిత్యంలో చేరు...దా చేరదా అని ఆలోచించికూడా అనేకగ్రంథాలను బయటికి ...యిస్తున్నారు.

"ఆశ్రయించినవారిని నోటితో లేదని పొమ్మనరు" మహారాజా...గారికి వచ్చిన—వస్తూవున్న ప్రతిష్ఠ ఇంతే.

...ఆవేదన—చివరికి ఈస్పష్టమైనా లేని మహామహావారి విష...లో మాకేమీ ఆశల్లేవు. కొందరి విషయంలో మొదట మొదట ...చెకొంచెం ఆశ కలిగింది; గాని చివరికి వుత్తిత్తి దయిపోయింది.

నేటికి, మహారాజాలుంగారికి, చరిత్రలో సువర్ణాక్షరాలతో ...తం కాదగిన ఆవేదన కలిగింది. ఆశలగడంలోనూ సాధించ—కార్యరూపం పొందించతగ్గ పరిస్థితుల్లో కలిగింది.

...ది చాలా మంచిన్ని వేళం.

...హారాజాలుంగారు ఆంధ్రవిశ్వవిద్యాలయానికి లక్షరూపాయల ...కం యేర్పరిచారు. ఈవిషయంలో అంతకాదు—పాటికవేలు ...నాలుగోవంతు—ఏదేశా వస్తువుకొంటే వర్తకులిచ్చే సర్వసామాన్యపు కమిషన్ కేటు ప్రత్యేకిస్తే మహారాజాలుంగారి పేరితో వేయిసంవత్సరాలదాకా యెందుకూ, పదేళ్లలో తెనుగులో ఎంతో సాహిత్యం వృద్ధిపొందుతుంది.

వార్ధకంలో, వొక గొప్ప సంస్థానానికి ఆధిపత్యం సంక్రమించినట్టే, మహారాజాలుంగారికి, తెనుగులో గొప్ప సాహిత్యం తయారు చేయించిన మహానుభావు" లనే యశస్సుకూడా సంక్రమించాలని మేము ఆశిస్తున్నాము.

ఇంకా దారి కనపడలేదు

మద్రాసులో, యీనెల మొదటి తేదీని, సర్. ఏ. పి. పాత్రోగారు మాహమ్మదీయ యువజనసమాజంలో వొక మహోపన్యాసం చేశారు.

ఆసందర్భంలో, వారు, కాంగ్రెస్సువారి తంత్రాలను చాలా చక్కగా ఖండించారు. అది సరే. జస్టిస్సుమంత్రాంగంలో వున్న లోపాలను కూడా వివరంగా చూపిస్తూ, వారు, చాలా తీవ్రంగా నిరసించారు.

బొబ్బిలిమంత్రాంగం ప్రారంభమైన ఆదిలో మంచి చిన్నెలు చాలా కనపడ్డాయి. మళ్ళీ పానుగంటి ప్రభువు మంత్రిపదవి అధిష్ఠించారా అనిపించింది; కాని రోజులు గడచిన కొద్దీ ఆ ఆశలు పూర్వపక్షం అయిపోయాయి.

మంత్రాంగంలో తమకి స్థానం లేకపోవడంవల్లనే పాత్రోగారిలా దండెత్తుతున్నారా అనే సందేహం దేశీయుల్లో కలక్కపోలేదు; కాని యేకారణంవల్లనైనా సరే, పక్షంలో ప్రముఖులైనవారిలా చెప్పడం బాగా యోచించతగ్గ విషయం.

జస్టిస్సుమంత్రాంగం దేశానికి అపకారం చేసిందని కాంగ్రెస్సువారి ఆరోపణ. అయితే, దీనికి సత్యంకంటే ప్రతిస్పర్ధ యెక్కువ కారణం. మాంటుఫర్డుసంస్కరణా లేవిధంగానూ తిరస్కరించబడలేదు. కాంగ్రెస్సువారు దూరంగా వెళ్లిపోగా జస్టిస్సువారు చేతనైనంతవరకూ వాటిని దేశాభ్యుదయంకోసమే అమలుజరిపారు. ఈవిషయం, పానుగంటి ప్రభువుకు, తనువు చాలించాక—యీరోజుదాకా కాంగ్రెస్సువారు ప్రశంసిస్తూవుండడం వల్ల దేశానికి తెలిసేవుంది; కాని బొబ్బిలిమంత్రాంగం అలాంటిది కాలేకపోయింది. ఇటీవల తటస్థించిన సన్నివేశాలను బట్టి చూడగా బొబ్బిలిమంత్రాంగం పక్షపుకట్టుబాట్లనూ, బలాన్నీ కుంగదీసింది. కాంగ్రెస్సుకి కూడా సందు కలిగించింది.

దేశీయులకు వైముఖ్యం కలిగించే పని వొక్కటా, తాలూకాబోర్డులను రద్దుచెయ్యడం జిల్లాబోర్డులను విభజించడం, ప్రతీమున్సిపాలిటీకీ కమిషనరుని నియమించడం, ఇనాములబిల్లు, మఠాలబిల్లు, గ్రామపంచాయితీల విషయం, ప్రాథమికవిద్యాశాసనం—ఇలాంటి వెన్నో ప్రజలను—బ్రాహ్మణేతర్లను కూడా రెచ్చగొట్టాయి.

దీనిమీద కాంగ్రెస్సువారు ప్రచారానికి కూడా దొరకపుచ్చుకున్నారు.

మంచిపనులనే వొక్కమాటుగా ప్రారంభించడంవల్ల అమానుల్లా కూలిపోయినప్పుడు, యిలాంటి పొరబాట్లను డజన్లకొద్దీ చేసిన జాన్బులిమంత్రాంగం దేశీయులకు వెగటు కావడం ఆశ్చర్యంకాదు.

ఇంతకీ :

కాంగ్రెస్సువారు శాసనసభలను బహిష్కరించినప్పుడు శాసనసభలో అధికారపదవులను ఆక్రమించ కలగడం వేరూ, వారు కూడా—చివరికి మంత్రాంగం స్వీకరించడానికిన్ని సిద్ధపడ్డప్పుడు తమ ప్రాబల్యాన్ని శాసనసభలో నిలుపుకోగలగడం వేరూనూ.

జస్టిస్సుమంత్రులకు ఈ విషయం తట్టేటట్టు లేదు.

గోషా అటు కూడా సౌకర్యమే

పెద్దాపురంలో జరిగిన క్షత్రియయువజనసభలో "క్షత్రియ స్త్రీలకు గోషా అట్టేపెట్టడమా, తీసివెయ్యడమా?" అని వొక ప్రశ్న వచ్చింది. దీనిమీద తీవ్ర మైన చర్చ జరిగింది. యువకులు రెండు పాయ లయిపోయారు. వోటింగు సమయంలో రెండు తెగలవారూ చాలా నిక్కచ్చిగా ప్రవర్తించారు.

చివరికి "గోషా వుండితీరా"లనే వారు గెలిచారు.

సాంఘికవిషయాల్లో తీర్మానాలూ, వాదాలూ, వోటింగూ నిష్ఫలాలు. వాటివల్ల పట్టుదల కూడా పెరిగిపోతుంది.

కాని వొక స్త్రీకి గోషా విధించడం అంటే ఆమెని అనుమానించడం తప్ప మరొకటి కాదు.

అప్పుడేనా అనుమానమే మిగుల్తుంది; కాని, స్త్రీ, స్వచ్ఛంద వృత్తి కలదయితే గోషా ఆమెని ఏమీ చెయ్యలేదు.

గోషా లేని స్త్రీలలో గోషాలేకపోవడంవల్లనే శీలభంగానికి పాల్పడేవారు లేరు.

దుష్ప్రవర్తన కల స్త్రీకి గోషా కూడా వొక సౌకర్యమే.

దీనికి లోకంలో అనేక నిదర్శనాలు కనపడుతూనే వున్నాయి. కోర్టులలో కూడా బల మైన రికార్డుంది.

పైగా—గోషా లేకపోతే స్త్రీ చెడిపోతుం దని అనుమానించే మనిషి, గోషాలేని స్త్రీలనుగురించి సదుద్దేశాలు కలవాడై వుండలేడు.

నిజంగా, పురుషుని మనోదౌర్బల్యానికి స్త్రీకి గోషా విధించడం కంటే పెద్ద నిదర్శనం మరి లేదు.

ఈయిరవయ్యో శతాబ్దంలో కూడా క్షత్రియయువకులు కొందరు స్త్రీల గోషాను సమర్థించడం కులానికి అభ్యుదయసూచన కాదు.

జాతీయనిర్మాణంలో—జాతీయాభ్యుదయంలో—జాతీయసుస్థితిలో యువతుల స్థానమూ, ప్రాబల్యమూ గుర్తించలేని యువకులు చలనచిత్రాలకంటే యెక్కువవారు కారు.

కంట్రాక్టునాటకాల పీడ వదలాలంటే

రాజమండ్రీలో నాటకం కంట్రాక్టర్లకు శిక్షలు పడ్డాయి.

అయితే: "దీనికి ఫలితం యేమిటి" అంటే "యేమీ లేదు. వుండదు" అని చెప్పాలి. ఎంచేతంటే? ౧. ఈశిక్షలు కంట్రాక్టర్లని తేలకుండా ముంచేసెయ్యకలవి కావు. ౨. శిక్షలకు సిగ్గుపడేవారయితే, ఈకంట్రాక్టర్లు కళని చంపడానికే సాహసించలేకపోయి వుందురు. ౩. ఒక్కొక్క నాటకప్రదర్శనంలో వచ్చే లాభంలో ఈజరిమానాలు ఎన్నో వంతూ కావు.

కొంచెం ఆలోచించి చూస్తే, ఈకంట్రాక్టునాటకాల దౌర్భాగ్యం న్యాయస్థానాల మొట్టికాయలవల్ల మాత్రమే శాంతించేది కాదు. ఇదే కాదు, ఏదీ కూడా సంఘంలో సరిఅయిన కట్టుబాటు చెలామణీ అయ్యేదాకా బాగుపడదు. ముఖ్యంగా దీనికి మొట్టమొదట ప్రజలకు సంగీతపుపిచ్చి వదలిపోయి దానిస్థానే రసపిపాస కలగాలి. నటులకు నాటకం అంటే యేమిటో బోధపడి, పెద్దమనిషితరహా అలవడాలి. కవులు కూడా నాటకం యెందుకు రాయాలో, దాని పదవి యెలాంటిదో తెలుసుకుని మరీ రాయాలి. అన్నిటికంటే ప్రధానం, పత్రికలు, తమ బాధ్యత—జర్నలిజం యొక్క వుద్దేశమూ, ప్రయోజనమూ గుర్తించి ప్రవర్తించాలి.

ఇన్ని సరిగా అమరేక, అప్పుడు, అధికార్లు కూడా నాటక ప్రదర్శనాలమీద వొకకన్ను వేసి వుంచాలి.

ఇంతకీ: ప్రజల్లో ఏఅంతస్థువారిలోనూ కూడా సరిఅయిన సాహిత్యప్రీతి కనపడ్డం లేదు.

దేశంలో కళాకుశలు లున్నారు; కాని వారిని అర్థం చేసుకుని ఉపయోగించుకోగల రసికులు లేరు.

కాగా, విద్వత్తుకల నటులు శాస్త్రీయ మైన నాటకం ప్రదర్శిస్తే బేడిమూక రాదు. ఇక పండితులా? వారికి కాంప్లిమెంటు టిక్కెట్లు వెళ్లాలి.

ఇలాంటి కొద్దిపాటి సత్కారాలకు లొంగిపోయే పండితులు కళలో వుండే ఆనందం యేం కనిపెట్టగలరూ? ఏం అనుభవించగలరూ?

ఏతావతా: నాటకకళోద్ధరణంకోసం పని చేస్తూవున్న నాటకకళాపరిషత్తువారే కర్తకర్మక్రియలు లేని నాటకాలతో కాలం గడిపేటప్పుడు ఇక దేశంలో ఇంతట్లో నాటకకళకి అవలంబం యెలా వస్తుంది?

కాని, యీ అంతస్థులోనే, కంట్రాక్టర్ల జులుం సాగకుండా చెయ్యాలంటే, నోటీసుల్లో చూపించబడ్డ నటులు వొకానొక అధికారికి కనపడి పూచీకత్తులు ఇచ్చేదాకా టిక్కెట్లు అమ్మకూడదని కట్టడిచేస్తే అల్లరికి అవకాశాలుండవు. కాని యింత కార్యక్రమం యెవరు నెత్తిని పెట్టుకుంటారూ?

వ్యాఖ్యానములు

భావం ప్రదర్శించ మనే కాదూ ?

"అడిగినవారి కల్లా అర్థము చెప్పుట కవియొక్క పని కాదు. యే యొక్కని కైనను చెప్పనే చెప్పదు. పూర్వకవు లందఱు వ్యాఖ్యానము లిచ్చిరేమి యున్నారా ?........కాని భావకవిత్వ మని చెప్పి యెగతాళి చేసి తిట్టకండి. అది రుచించకపోయినా, అర్థము కాకపోయినా యిది యీనాటివాళ్ల వెఱ్ఱి యన్నట్లు త్రోసివేయండి కాని నిందించకండి. ఆకవికి అడ్డు రాకండి. ఆకవి తన యిష్టము వచ్చినట్లు భావాలను ప్రదర్శించుకొనుటకు స్వాతంత్ర్య మివ్వండి"

—దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు

భావకవుల కిప్పు డిది వొక వేష మయిపోయింది.

ఎవ రడిగినా, యెక్కడ అడిగినా, యేసందర్భంలో అడిగినా, యెందుకోసం అడిగినా వొకటే ధోరణి. పైగా "తన పద్యాలకు తెట్లు అర్థం చెప్పాడా ? టాగూరు చెప్పాడా ? చదివి బోధపరుచుకోలేనివాడికి చెబితే మాత్రం యేం తెలుస్తుంది ?" అని యెదురు వాదం.

భావకవుల సమర్థనాలు వేరు కావచ్చు. రచనాపద్ధతి కూడా కొత్తది కావచ్చు. భావాలు కూడా పరికొత్తవే కావచ్చు. ప్రాచీన సాంప్రదాయానుయాయులు యీనవీనతను గ్రహించలేకేపోవచ్చు: కాని తెలవనిచోట అడిగి తెలుసుకోవడం సిగ్గుమాలిన పని కాదు. కవులను అమర్యాద చెయ్యడం కూడా కాదు.

కవి శరీరం పాంచభౌతికమే. అందుచేత క్షణభంగురమే ; కాని అతని జీవితం ధృవతార లాగ శాశ్వతం.

కవి మనిషే; కాని అతనిలో వుండేది దైవికాంశ.

కవి వొక్క చూపు చూశాడా, అక్కడ తలుక్కు మని మెరుపు మెరసినట్టుంటుంది.

కవి వొక్క పని చేశాడా, అందులో స్వేచ్ఛా, స్వాతంత్ర్యమూ చిప్పిలుతూ వుంటాయి.

కవి వొక్క పలుకు పలికాడా, అమృతం వొలికినట్టూ, వీణ జిలిబిలిపాట పాడినట్టూ వుంటుంది.

రసాధిదేవత అక్కడ లాస్యమే చేస్తుంది.

కవి జీవితం వొక మహాకావ్యం. ఆకవితో సమకాలికత్వం రసికుడికి వరప్రసాదం.

కావ్యం చదువుతూ వున్నప్పుడు, కవి, అక్కడ వుండా లన్న నిర్బంధం లేదు; కాని వుంటే మాత్రం అస్థలం శతపత్రాల ప్రసరించినట్టు శోభావంతమై వుంటుంది.

కవి తన పద్యాలు తానే చదవా లని పట్టుబందీ లేదు; కాని చదివితే మాత్రం మలయమారుతం వీచినట్టు హాయిగా వుంటుంది.

కవి తన రచనలకు తానే అర్థం చెప్పా లని నియామకం యేమీ లేదు. అయితే; చెబితే మాత్రం పోతనీళ్లతో పెరిగే లతకూనమీద అమృతం వర్షించిన ట్టుంటుంది.

కవి సజీవుడై వుండనప్పుడు అతనికవిత్వం బోధపరుచుకుని విప్పి చెప్పగల వ్యాఖ్యాత బయలుదేరేదాకా కనిపెట్టుకుని వుండవలసిందే; కాని ఆకవి బతికే—కొద్దిదూరంలో—అతిసమీపంలోనే వున్నప్పుడు వ్యాఖ్యాతకోసం కనిపెట్టుకునివుండడం యేం అందమూ?

కాకపోయినా, కవి ఔన్నత్యాన్నీ, గాంభీర్యాన్నీ పూర్తిగా గ్రహించడం వ్యాఖ్యాత కెప్పుడూ అసంభవమే. ఇలాంటి సందర్భంలో రుచులు మారిపోయిన కాలాంతరంలో సరియైన వ్యాఖ్యానం బయలుదేరడం అసాధ్యం కాదూ ?

మొన్నటిదాకా సారస్వతాన్ని రాజులే పోషించారు. ప్రతీ రాజూ తన సంస్థానంలో కవికి అగ్రతాంబూలం యిస్తూనే వచ్చాడు.

ఆరాజు లందరూ ఆకవుల నందర్నీ గ్రంథాలు రచించమని మాత్రమే నియోగించలేదు. నిండుకొలువుల్లో పద్యాలు చదివి మాత్రమే వూరుకో మనలేదు.

ఆకాలంలో కవులకు పోటీ అతితీవ్రంగా వుండేది. పండితుల విమర్శనాలు కూడా తీవ్రంగానే—కటువుగానే వుండేవి.

తన రచనలు శ్రావ్యంగా చదివి, అర్థం చక్కగా విప్పిచెప్పి, ప్రతిపక్షుల పూర్వపక్షాలను దృఢంగా యెదిరించి, తన రచనలు సమర్థించుకోగల కవికే అప్పుడు రాజాల సత్కారాలూ, ప్రజల పూజలూనూ.

పోనీ, యీ భావకవులు తమ రచనలను పత్రికలలోనూ, గ్రంథరూపంగానూ ప్రకటించి వూరుకుంటారా ? వీరందరూ పిలిచిన చోటల్లా—వేసిన ప్రతీసభలోనూ—అడగడం తరవాయిగా తమ పద్యాలు 'ఝూ' మ్మని చదువుతారు ; కాని అర్థం చెప్పమనేటప్పటికి పైసాయిలో మాట్లాడతారు. ఏం ?

హిందూమతంలో చోటు లేదు

మొన్నటి భూకంపంవల్ల క్వెట్టానగరమూ, తత్ప్రాంతమూ బగ్గం పాడయిపోయినప్పుడు చాలామంది హిందువులుకూడా నాశన మయిపోయారు.

కొన్ని కుటుంబాలలో పిల్లలు మాత్రమే మిగిలారు. మరికొన్ని కుటుంబాలలో తరుణవితంతువులు మాత్రమే నిలిచివున్నారు.

దొరతనంవారు, ఇతరమతాలవారితో పాటు వారిని కూడా రైళ్లలో తెచ్చి లాహోరులో విడిచిపెడుతున్నారు.

ఇలాంటి సమయంలో, మాహమ్మదీయులు, స్త్రీలూ పురుషులూ

కూడా వారిని అపహరించుకుని పోయి తమ మతంలో కలుపుకుంటున్నారని ప్రబలమైన వదంతి బయలుదేరింది.

అక్కడి హిందూపత్రికలు ఈవిషయం చాలా తీవ్రంగా వ్రాస్తున్నాయి.

అయితే: చౌదరీ ఖలీఖ్ ఉల్ వాక్ అనే మహమ్మదీయ ప్రముఖులొకరు [illegible] అసత్యమని ప్రకటిస్తున్నారు [illegible] ఖాతో [illegible] అపన్నులను స్వాగతం యిస్తూవున్న [illegible] ఇది [illegible] "[illegible] హిందూ స్త్రీలనూ, శిశువులనూ అపహరించుకుని [illegible] మహమ్మదీయులు [illegible]" అనిప్రకటిస్తున్నారు [illegible] ఎంతమాత్రమూ [illegible] కొంటున్నారు.

కానూ [illegible]

[illegible]

[illegible] మహమ్మదీయులలో [illegible] అనే [illegible] హిందూ [illegible]

[illegible] మహమ్మదీయులయిపోయారు.

[illegible] మహమ్మదీయులయి పోతున్నారు.

[illegible] —— [illegible]

[illegible] ......[illegible]?

[illegible] చాలా [illegible] పోతున్నాయి. [illegible] లేదు. [illegible]

[illegible]

[illegible] చేర్చుకుంటూను. హిందువులు [illegible] బయటికి [illegible].

[illegible] ——

మహమ్మదీయులు [illegible] ఇతర మతాలలో [illegible] చేరుకోవడానికి [illegible]

[illegible] టారు.

హిందువులు [illegible] తమవారు [illegible] తలుపులు [illegible] టారు, వారికి [illegible] వారి [illegible] తలుపులు బిగించుకుంటారు.

ఇంపేతే, రోజురోజూ, మహమ్మదీయులు పెరిగిపోతున్నారు. హిందువులు తరిగిపోతున్నారు.

ఇప్పుడు, కొందరు క్రైస్తవాతివేత్తులను మహమ్మదీయులు తమలో చేర్చుకుంటూ వుండడం నిజమే అయితే అది హిందువుల [illegible] అవుతుంది; కాని [illegible] విషయంలో [illegible].

క్రైస్తవమిషనరీలనేకులు మన నిమ్నజాతివారిని [illegible] వుంటేనుంచే [illegible]

[illegible] ......[illegible]

మన [illegible] వయినా [illegible].

[illegible] అనుకూలమో అవునో [illegible] వాటిని [illegible] అన్యమతప్రవేశానికి [illegible] నేనా వుండనివ్వాలి. [illegible] హిందువులను [illegible] లేదు. హిందూ [illegible] కొన్ని [illegible] కొన్ని [illegible] వాటిని [illegible]

[illegible] ఆయుకొన్న [illegible] నిలుపుకోలేక [illegible] పోయింది.

మనం హిందువులం. [illegible] లేదు. [illegible] మన [illegible] మన హిందుత్వానికి [illegible] మనతో పాటు మహమ్మదీయులూ, క్రిష్టియనులూ, జొరాస్ట్రియనులూ మరికొందరూ కూడా యీదేశంలోనే వుంటూ వున్నారు. [illegible] యీదేశ [illegible] హిందువులు [illegible] ప్రత్యేకత్వం [illegible] ప్రత్యేకతను [illegible] మన [illegible] లేదు.

ఏ [illegible] మహమ్మదీయులూ, క్రిష్టియనులూ, మొదలయినవారూ ప్రతిదినమూ మత ధర్మాలను వింటూ వుంటారు. మననం చేసుకుంటూ వుంటారు. బోధపరుచుకుంటూ వుంటారు. ఆచరణలో పెట్టుకుంటూ వుంటారు. వాటిని పూజిస్తూ వుంటారు. వాటిని [illegible] వ్యాప్తిచేస్తూవుంటారు. వాటికి [illegible] అయితే తమ ప్రాణాలు [illegible].

ఎందుకా!

[illegible] వేరూ, [illegible] జీవితాలు వేరూ కావు. అవి వారి [illegible] అయిపోయి, [illegible] మయిపోయి వున్నాయి.

మనలో యిలాంటి [illegible] లేరు. ఇది మనం [illegible] వారలలో చూసి "ఓహో, ఇది యిలా వుంటుందా?" అని [illegible] లేదే; కాని మనలో [illegible]. లేనే లేదు కూడాను.

ఒక్క మహమ్మదీయులను చూడండి. ప్రపంచకం అంతటా వారు నిండివున్నారు. పెద్ద జాతులవారిలో వారొకరు; కాని అందరికీ దేవుడు అల్లా ఒకడే. ఆ దేవుని గురించిన భావన ఒకటే. ఆ అల్లాను తెలిపిన ప్రవక్త మహమ్మదువారు ఒక్కరే.

ఇలాగ సంప్రదాయం ఒక్కటే కావడంవల్ల—భావనాచక్రం ఒక యిరుసుమీదనే తిరుగుతూ వుండడంవల్ల—జీవనప్రవంతి ఏకముఖంగానే ప్రవహిస్తూ వుండడంవల్ల ఆ మతానికి శైథిల్యం లేదు. వైముఖ్యం లేదు. పైగా రోజురోజుకీ వృద్ధిపొందుతోంది. రోజురోజుకే బలపడుతోంది.

క్రైస్తవమతుల సంగతి కూడా యిలాగ వర్ధమానదశలోనే వుంది. ...స్త్రీమతులూ— ఇతరమతావలంబులు కూడా అభివృద్ధిలోనే వున్నారు.

పాపం! ఏమి హిందువుల కేమి!

హిందువుల దేవుడు—... దేవు డొక్కడే అన్నమాట హిందువులలో చెల్లనే లేదు. హిందువుల సంఖ్యకంటే వారి దేవుళ్ళ సంఖ్య యెక్కువ. ఆ దేవుళ్ళ మహాత్మ్యాలకు లాగే ... స్థానాలు— వాటిలో ఒక్కొక్క దేవుణ్ణాశ్రయించిన ఒక్కొక్క ప్రవక్త. ఆ ఒక్కొక్క ప్రవక్తకీ ఒక్కొక్క గ్రంథం. అతిముఖ్యగ్రంథం అంటివొకే ఒక్కటే దాని అయితే కొంత ... కాని వారిలో ... మాటలరానివారు. వినరాని ... ఇతరులకి చెప్పరానివారు—

... నుంచి వొక ... హిందూబాలుడు వచ్చి లాహోరులో ... అతిశాస్త్రి హిందువు ... అంటే ... ? అతను స్పృశ్యుడా, అస్పృశ్యుడా? లేకపోతే ...? శూద్రుడా? అదీకాక అతడొక ... ? లా ... లో పుట్టిన ... ? ఇన్ని అను ... లతో సర్దిపోయే హిందువు ఆ బాలుణ్ణి సమాప్తించలేడు. ఇవే ... యితని ... ప్రేమతో—తమసంఖ్య ... కాని కన్నా ... చేతులు చాచి ... సర్వమతాల ... తను ... లో ... చెప్పారు.

ఆ బాలుడు అది మొదలు వారిలో సమంగా మానవసమాజ ... అన్ని ... హిందువు అతన్ని ... వారిలో అతని సేవ యేమిటి?

... అన్నీ యిలాగ ... పోతూ వుండగా—మానవత్వం ... పోతూ వుండగా హిందూ వంశవారు. తన వారిని ... లో కలుపుకుంటూ వుండగా మాని ... నిరసించడంకంటే యింకేమి ... గలమా?

... అంతకు ... చెప్పలేను.

... రాతీకవిశేఖరు లగు కే. ఎమ్. మున్షి గారు అన్నిరాష్ట్రము లలోని సాహితీపరుల అన్యోన్యపరిచయమును పెంపొందించుటకును, వివిధదేశభాష లేరీతి విధమున అభివృద్ధిపొందుచున్నవియు సమాలోచించుటకును అఖిలభారత సాహిత్యపరిషత్తను ఒక వ్యవస్థను నెలకొల్పుటకు ప్రయత్నించుచున్నారు. ఈ యుద్దేశమును నెరవేర్చుటకు ముందు ఆయా రాష్ట్రములలోని నేటి కవుల పేర్లను సమకూర్చవలసియున్నది...... .....''

ఇలా చెబుతూ (౧౫-౩-౩౫) కృష్ణాపత్రిక రెండుమూడు వారాలుగా తెనుగు రచయితల జాబితా ప్రకటిస్తోంది.

ఈ మాటలు చూచేటప్పటికి మన తెనుగురచయితలకు ఎన్నో ఆశలు కలిగాయి. ఆంధ్రసాహిత్యపరిషత్తువల్ల వలుపులేనా లాభం లేకపోవడంవల్ల ... మనవారు ... తన ... సేవ లేక వున్నారు.

కృష్ణాపత్రిక మాటలమట్టుకే మున్షీ గారి ప్రయత్నం నిష్కల్మషం; కాని ... హిందూదేశభాషల విషయంలో, ... గారు ... తెలిసినవారే. కొన్ని ... గా ... కనపడుతున్నారు.

ఇన్ని ... యేమిటంటే? ... గారి ప్రయత్నం తెనుగుకవులను ... దెబ్బతీయడం.

అఖిలభారత సాహిత్య ... హిందీసాహిత్య సమ్మేళనానికి ... ప్రాంతరం.

కృష్ణాపత్రిక మున్షీగారి లేఖను ప్రకటించకపోవడానికి గల కారణం యేమిటో ... అలాగే వుండిపోవచ్చు; కాని ఆ లేఖ గోపాలశాస్త్రి గారు ... హిందూపత్రికలో పూర్తిగా ప్రకటించబడింది *

... గారి లేఖ ...

"... దేశంలో, ... జాతీయభావం బాగా ప్రబలివుంది. ఇక ముందు కూడా అలాగే వుంటుంది. అఖిలభారతీయుల బల పడినకొద్దీ భిన్నరాష్ట్రాల ప్రయత్నాలు యొక్క సాఫల్యం పొందుతూ వుంటాయి. హిందూదేశం సంపూర్ణమైన జాతీయతను పొందా లంటే ... భిన్నరాష్ట్రాల ... సాహిత్యసంపదలతో సమకూర్చబడ్డ అఖిలభారతసాహిత్యసమ్మేళనం అవశ్యమైన వుపకరణం. అయితే: అట్టి అఖిలభారతసాహిత్యసమ్మేళనం హిందీ ద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది. దీనికి భిన్నప్రాంతాల సాహిత్యవేత్త ... కలిసి ... చెయ్యాలని కోరి చెప్పక్కర లేదు''

భారతదేశానికంతటికీ సామాన్యభాష హిందీ అంటే మేమెప్పుడూ ఆక్షేపించలేదు. ప్రముఖులు పదిమందీ కలిసి ఆ స్థానంలో యే భాషను ప్రతిష్ఠించినా మేము శిరసావహిస్తాము. ఆ స్థానం తెను

* జాన్ ... తేదీ ఆంధ్రప్రభలో పడిన ఆంధ్రానువాదం మూలానికి అనుగుణంగా లేదు. వాట్లో ప్రధానమైన అంశాలు విడిచిపెట్టబడ్డాయి.

గుభాషకి ఇవ్వకలసిం దని గాని, హిందీకి వద్దని గాని మావాదం కాదు. ఎవ రేనా పదిభాషలను ప్రతిపాదించి అభిప్రాయం చెప్పకలసిం దంటే మేము హిందీని కాదని వాదించబోము. అంచేత అఖిలభారతసాహిత్య పరిషత్తుయొక్క కార్యక్రమం హిందీలో నిర్వహించబడా లంటే కూడా మేమడ్డుచెప్పము; కాని మున్షి గారు రంగు పూస్తూవున్న యీ అఖిలభారతసాహిత్యపరిషత్తు పేరికి తగిన పని చెయ్యడానికి కాదు.

మున్షి గారే యిలా రాశారు.

"గత ఏప్రిలులో మహాత్ముని అధ్యక్షత కింద ఇందూరిలో జరిగిన హిందీసాహిత్యసమ్మేళనం దీనికి అవసర మైన అవకాశం కలిగించింది. ఆసమ్మేళనానికి సంబంధించిన సాహిత్యపరులలో అనేకులతో నేను చర్చించినప్పుడు వారిలో అనేకులకున్నూ యిట్టి వుద్దేశం వుండడమూ, దానినిగురించి ప్రయత్నాలు సాగించవలసిన సమయం వచ్చివుండడమూ తెలియవచ్చింది. ప్రముఖు లైన భిన్నప్రాంతాల సాహిత్యపరులను హిందీద్వారా ఏకోన్ముఖులను చసే వుద్యమం నడపడానికి మహాత్ముడు కూడా అంగీకరించివున్నాడు. ముందిది కార్యరూపం దాల్చబడ్డట్టయితే అంతరరాష్ట్రీయసాహిత్యపరిషత్తు ఏదో వొక రూపం పొందగలదనంతట లానే ప్రవర్తిస్తుం దని సమ్మేళనం ప్రతినిధులకు అభిప్రాయం కలిగింది. అంచేత అహిందీసమ్మేళనం యీ కింది ప్రస్తావాన్ని తీర్మానించింది.

"దేశంలో, ప్రాంతీయభాషలలో పనిచేస్తూవున్న సాహిత్యపరులకందరికీ అన్యోన్యసంబంధం కలిగించడానికిన్నీ, హిందీభాషావికాసానికి వారి సహాకారం పొందడానికిన్నీ, అవసర మైనప్పుడు మరికొందర్ని చేర్చుకునే అధికారంతో ఈ సమ్మేళనం ఈ కింది వారినిఒక కమిటీగా ఏర్పాటుచేస్తోంది.

౧ కే. ఎం. మున్షి గారు. (కన్వీనరు)

౨ గిరిధరశర్మ గారు.

3 హరిహరశర్మగారు. (వీరు మద్రాసునంకలి దక్షిణ హిందీప్రచారసభవారి దంపె సాధులై తెనుగుమీద ఫిరంగులు మోగ్గాయించివున్న వారే. ఈముట్టడిలో హిందూస్థానీలకు మెప్పు కలిగించగలగడంవల్లనే వీరి కీపదవి ప్రసాదించబడ్డది)

ఇదీ సంగతి. హిందీలో వాఙ్మయం లేదనీ ఏమేనా వుంటే అది అతిమలినంగా వుందనీ గాంధిగారే అనేకమాట్లు చెప్పివున్నారు. అలాంటి హిందీలో మంచి సారస్వతం తయారు చేసుకోడానికి హిందూస్థానీలు, గాంధిగారి సలహాతో వేసిన యెత్తుది. గాంధిగారు దక్షిణదేశభాషలను మారణం చెయ్యడానికి హిందూస్థానీలవల్ల లక్షరూపాయలు పుచ్చుకుని యిక్కడికి పంపిస్తున్నారు. దానికి సాయం యిప్పుడు భిన్నప్రాంతాల రచయితల నందర్నీ హిందీకి దాసులుగా తయారుచెయ్యడానికి యీవిధంగా ప్రయత్నాలు సాగిస్తున్నారు.

అయితే: సామాన్యభాష, జాతీయభాష, అనే యీమాటలు సమానార్థకాలు కావనీ, వీటికి చాలా వారవుందని గ్రహించలేని వారు ఈతీర్మానంలోవున్న వయవంచనను గూడా గ్రహించలేరు.

హిందీ సామాన్యభాష మాత్రమే అయితే యేప్రాంతీయభాషకీ అపాయం కలగదు. అది హిందూదేశానికి జాతీయభాష అంటే మాత్రం తక్కిన ప్రాంతీయభాషలు మూలపడతాయి. ఏమంటే? జాతియొక్క విజ్ఞానం అంతా నిహితం అయివున్నదే జాతీయభాష. అంచేత హిందూవిజ్ఞాన మంతా హిందీలోనే జాగ్రత్తచెయ్యబడితే తతిమ్మా భాషలకు ఇక నిలవనీడ యేదీ?

ఏప్రాంతంవారి కాప్రాంతీయభాషలోనే జాతీయవిజ్ఞానం అంతా కూలంకషంగా వుండాలి. ఈసిద్ధాంతాన్ననుసరించి హిందీ కూడా వొక ప్రాంతీయభాషే కనక దాల్లో కూడా జాతీయవిజ్ఞానం నిహితం కావాలి. అయితే; హిందూస్థానీలు మాత్రమే హిందీని ఆవిధంగా బలపరుచుకోవాలి. తక్కిన ప్రాంతీయభాషలన్నీ నవీనవిజ్ఞానం ఓనమాలదగ్గిరనుంచీ సంపాదించుకోవలసివున్నాయి; కనక ఆభాషలవారు హిందీకోసం పాటుపడడానికి తీరుపడీ, అవకాశాలూ లేవు.

ఇది యిలా వుండగా: ఈతీర్మానాన్ని వీరెలా ఆచరణలో పెట్టదలిచారో చూడండి.

"ప్రాంతీయసారస్వతాలలో అన్యోన్యమూ ఎక్కువ సంబంధం కలిగించడం ద్వారా మొట్టమొదట ప్రకృతస్థితిని సవరించవలసివుంది. కనక, మొదటిసోపానంగా వొక కొత్త హిందీమాసపత్రికను ప్రారంభించడానికి—లేక—ఇదివరకు వున్నవాటిలోనే వొక (హిందీ) పత్రికను వినియోగించుకోడానికి నిశ్చయించబడ్డది. ఈ పత్రికలో ప్రతీ ప్రాంతీయభాషకీ వొక సెక్షను ప్రత్యేకించబడుతుంది. భిన్నరాష్ట్రాల సాహిత్యపరులు దానికి వ్యాసాలు పంపాలి. అవి హిందీలోకి మార్చబడి ఆయాభాషల సెక్షన్లలో ప్రకటించబడతాయి"

హిందీలోకి అనువదించబడే అవ్యాసాల మాతృకలన్నీ యేమయిపోతాయో జర్నలిజం తెలిసినవారికి చెప్పనక్కరలేదు. నిజంగా యీ హిందీప్రచారకులకు తక్కిన ప్రాంతీయ సారస్వతాలయెడల దుశ్చింతే లేకపోతే వాటికి అపాయం కలిగే యీ విధానం అవలంబించియుండరు. ప్రతీప్రాంతంలోనూ పెద్దపెద్ద మాసపత్రికలు ప్రకటించబడుతూనే వున్నాయి. వాటిలో ఆప్రాంతాలకు సంబంధించిన, పేరుపడ్డ సాహిత్యపరుల వ్యాసాలు కనబడుతూనే వున్నాయి. అవ్యాసాలనే హిందీలోకి యెందుకు మార్చుకోగూడదూ యీ హిందీప్రచారకులూ? దీనివల్ల తతిమ్మా ప్రాంతీయ సారస్వతాలూ, హిందీసారస్వతిమూ కూడా నిర్బాధంగానే వికసిస్తాయి కాదూ?

అడగనక్కర్లేదు. ఈహిందీ ప్రచారకులకు ఇలాంటి సచ్చింతగాని, ఔదార్యంగాని లేనేలేవు. వారు హిందీని హిందూదేశానికి

సామాన్యభాషగా ప్రవర్తింపచెయ్యడానికి మాత్రమే నిశ్చయించు లేదు. తక్కిన ప్రాంతాలవారిని సాహిత్యానికి కూడా హిందీని నియించేటట్టు చెయ్యడమే వారి దీక్ష.

దక్షిణహిందూదేశీయుల అమాయికత బయలుపడ్డకొద్దీ హిందూ నీలూ, హిందీప్రచారకులూ యెంతెంతలేని వ్యూహాలేవా పన్ను న్నారు. ఎన్ని శ్రీరంగనీతులు చెప్పినా హిందువులలో కూడా రాజ్యకుణవాంఛ తక్కువగా లేదు.

కానివ్వండి. సింహం, గుహలో నిద్రాముద్రితమై వున్నంతసేపూ చిట్టెలకలు దానిమీద పురుకులూ, పరుగులూ పెడుతూ చెల గాటా లాడుతూనే వుంటాయి. తరవాత......?

ఒక మూల తామూ తయారుచేయిస్తూనే

కల్లూరి సూర్యనారాయణరావుపంతులుగారు (౧౩-౫-౩౫) ఆంధ్ర పత్రికలో వొక లేఖ ప్రకటించారు. అందులో, వారు, పాఠశాల లోనూ, కళాశాలల్లోనూ వుపాధ్యాయులుగా వున్న పండితులను విమలకంటే నికృష్టంగా చిత్రించారు.

పండితులు, కాకినాడనగరంలో సభ చేసుకుని హైస్కూలు టీచర్లకి లాగే—కాలేజీ ప్రొఫెసర్లకి లాగే తమకీ పెద్దజీతా లివ్వా లని గవర్నమెంటుని కోరుతూ తీర్మానాలు చేసుకున్నారు. దాని మీద పంతులుగారి ధోరణి యిలా బయలుదేరింది.

పంతులుగారికి పండితు లంటే సరియైన అభిప్రాయం వున్నట్టు లేదు. అంచేతే, వారు, పండితులకు ఏజ్ఞానం అందుబాటులో లేకుం డాపోతోందో అది వారికి లేదని ఆక్షేపిస్తున్నారు. నిజానికి, ఆ జ్ఞానం, పండితులకు మాత్రమే కాకుండా చదువుకున్నా మనుకునే వారి కందరికీ కావలసిందే; కాని మన విద్యావిధానమూ, విశ్వ విద్యాలయాలూ వుండవలసినట్టు లేవనే విషయం మరిచిపోయి పంతు లుగారా లేఖ రాశారు.

ఉభయభాషాప్రవీణ, సాహిత్య విద్యాప్రవీణ—ఇత్యాదిపరీక్ష లకు విశ్వవిద్యాలయంవా రేర్పరిచిన విషయా లన్నీ—వాటికి సంబం ధించిన గ్రంథా లన్నీ చదివి, కఠినపరీక్షలకు తాళుకుని, అతి సందిగ్ధ స్థితిలో కూడా దిగ్విజయం పొంది పండితులు పట్టాలు గడించుకుం టున్నారు. పాఠ్యగ్రంథాలలో అవసరం లేనివి—ప్రయోజనం కలి గినివి—పైగా ప్రతిభను మొక్కవోగొట్టేవి చాలా తుక్కు గ్రంథా లున్నాయని పండితులకు తెలుసు; కాని యేమిటి చెయ్యడం? వాటిని చదివితీరాలి. చిక్కనైన మెదడంతా కరిగించేసుకో వాలి. లేకపోతే పరీక్ష బోల్తాకొట్టిస్తుంది.

ఆన్ని గ్రంథాలు చదువుతూ వున్న పండితులు చరిత్రా, భూగోళ శాస్త్రమూ, భౌతికశాస్త్రాలూ చదవలేకపోరు. వాటిలో ప్రజ్ఞ సంపాదించుకోలేకపోరు. అయితే: పాఠ్యగ్రంథాలను నిర్ణయించే వారికి ఆదృష్టి లేదు. వారిలో ఇంగ్లీషు పండితులుకూడా వుంటూనే వున్నారు. మన పంతులుగారిలాంటి ప్రాచ్యవిజ్ఞాన విముఖులున్నూ వుంటూనే వున్నారు; కాని యేం లాభమూ? వారి కాలోచన లేదు. వారికి ఆవేదన లేదు. వారికి ధైర్యసాహసాలు లేవు. కాగా పండితులు పండితులుగానే తయారవుతున్నారు. చివరికి పంతులు గారి యీసడింపులకు కూడా పాల్పడుతున్నారు.

"దేశారాధన కన్ని విషయములలో ముందుకు గుమికించగల సాహిత్యము, శిల్పము, చిత్రలేఖనము, సంగీతము ఈ పండితులయం దెట్లుండును? వీరికి వెచ్చని రక్తముతో, వివిధోద్యమములలో ముందుకు దుముకదలచుకొను విద్యార్థులమీద సానుభూతి యెట్లుం డును?" అని అడుగుతున్నారు, పంతులుగారు. అయితే: బి. ఏలై, ఎం. ఏలై—టీచర్లూ, ప్రొఫెసర్లూ కూడా అయి "ఇంగ్లీషుభాషా పండితుల" మని వెన్నువిరుచుకు తిరిగేవారిలో పండితులకంటేనూ ముందుగడ్డ లెంతమంది వున్నారో పంతులుగా రెరుగుదురా? డాక్టరు బిరుదులవంటివి కలవారు ఎందరు విద్యార్థుల లేవిడీలకు గురి అవుతున్నారో కూడా పంతులుగా రెరుగుదురా?

"వీరికి నెలకు రు ౧౫ ల జీతము గల పండితపదవి దొరకకు న్నది. ఆపదవి దొరకకపోతే వీరు చెల్లని నాణెములు కదా" అం టున్నారు. పంతులుగారు. ఇది మరీ బాగుంది. ఉద్యోగాలు దొర క్కపోతే యేవ రేం చేస్తారు? బజార్లలో పంచలను కూచుని వచ్చే పోయేవారి కాలిజోళ్లకు రంగులు పూసి. కూలిచేసి పట్టభద్రు లనే కులు పొట్టపోసుకుంటున్నారు. లాపరీక్షలో తమకంటే యెక్కువ మార్కులు సంపాదించిన్ని వకీళ్లనేకులు వృత్తిపన్ను మొత్తా లయినా సంపాదించుకోలేకపోతున్నారు. పంతులుగారు దీని కేంచెబుతారూ? పార్టీ లెవరూ వచ్చి వుండకపోతే తామున్నూ చెల్లని నాణెం అయిపోయివుందు రనే సంగతి యీవాక్యాలు రాశా కేనా పంతులుగారికి స్ఫురించిందా?

"నేను భాషాజ్ఞానమును నిరసించువాడను కా" నంటున్నారు పంతులుగారు. ఇది అర్థం లేనిమాట. వాళ్లిదగ్గరనుంచి వచ్చింది కూడా కాదు. ఎంచేతంటే! భాషాజ్ఞానం నిరసించతగ్గది కాదని తెలిసివున్నట్టయితే ఆభాషాజ్ఞానం అతిమాత్రంగావున్న పండితులను గురించి వారింత తేలికతనం చూపించివుండరు. ఇంతే కాకుండా కర్తృకర్మక్రియలు లేని వికటవాక్యాలతో స్వయంగా గ్రంథాలూ, ఇతర్ల పుస్తకాలకు పీఠికలూ, పత్రికలకు శరపరంపరగా వ్యాసాలూ రాయడానికి సాహసించికూడా వుండరు.

ఇంతకీ: తమ ఆధీనంలో వున్న ఆంధ్రగీర్వాణవిద్యాపీఠంద్వారా తామే యిలాంటి పండితుల నకేకులను ప్రతిసంవత్సరమూ తయారుచే యిస్తూ వుండడంలో వున్న ఔచిత్యం యేమిటో పంతులుగారు కాస్తసెల విప్పిస్తారా?

ఒకర్ని చూసేనా.............?

బ్రజనందనశర్మ—ఇది తెనుగుపేరు కాదు. వీరు తెనుగువారున్నూ కారు. దక్షిణహిందూదేశానికి వీరికి చాలా దూరం. వీరు పచ్చి హిందూస్థానీలు.

మంతెనవారిపాలెంలో వున్న హిందీమహా (?) విద్యాలయంలో వీరు ప్రధానోపాధ్యాయులు ట.

వీరి లేఖ ఒకటి ఆంధ్రపత్రిక (౧౨-౬-౩౫)లో వుంది అది యీ మాటలతో ప్రారంభం అయింది.

"హిందీప్రచారమందు శిథిలత వచ్చినదని చెప్పుట యసత్యము కానేరదు. తగ్గిపోవుచున్న పరీక్షార్థుల పట్టికయు, వస్తువేయును దీనిని సమర్థించుచున్నది. ఇంతవరకు హిందీకొరకు తహతహలాడుచున్న జనసామాన్యమునందు నేడు నిరుత్సాహము కన్పడుచున్నది. ప్రచారకులకు పని తగ్గిపోయినది. హిందీప్రచారము తుదిదశతో ముగిసినదా? హిందీవ్యాపన యంతిమదశవరకును వచ్చినదా?........"

తెనుగుభాషను చంపేసి, దాని స్థానే హిందీని ప్రవేశపెట్టడానికి వీరు, గుంటూరుజిల్లాను దిగుమతీ అయినారు. కాంగ్రెస్సుని మాటుచేసుకుని బుకాయిస్తూ, మనవారిని కొందరిని లోపు చేసుకుని శక్తికి మించిన వుత్సాహంతో వచ్చిన పని కొనసాగింపుకుంటున్నారు.

కనకనే యీ గాభరా. ఇంతలోనే యీ ఆందోళనం.

నిజమే. ఎవరికేనా ముందుకి గెంటుతూవున్న పనివ వెనక్కి నడిస్తే కంగారు తక మానదు.

కాని, వీరి విచారం, సజీవ మయిన—మూడుకోట్ల పుత్రులు గల తెనుగుభాషకు కాణాచి అయిన దేశంలో తమ హిందీకి ప్రచారం తగ్గిపోతోం దని.

నిజంగా, మనమీద యిది సవాలు. మన ఆత్మగౌరవాని కిది అగ్ని పరీక్ష.

ఒక విదేశీయుడు వచ్చి, మన దేశంలో తన భాషకి ప్రచారం తగ్గిపోతోం దని విచారించాటప్పుడు, మన భాషను హతమార్చడంలో మనం అతగాడికి సాయపడవలసిం దేనా?

"హిందూదేశానికి సామాన్యభాష హిందీ" అంటే మాకేమీ తగువు లేదు; కాని హిందీ సామాన్యభాషగా చెలామణీ అయే రోజులు చూపుమేరలో లేవు. "హిందీ సామాన్యభాష" అని తీర్మానించిన కాంగ్రెస్సులోనే హిందీకి దిక్కు లేదు. కారణం: మహమ్మదీయులు హిందీని ప్రతిఘటిస్తున్నారు. వారు వుర్దూ సామాన్యభాష కావా లంటున్నారు. మహమ్మదీయులు ప్రతికూలంగా వున్న యేవిషయంలోనూ కాంగ్రెస్సుకి అడుగు ముందుకి పడదు. కాంగ్రెస్సు చరిత్ర అంతా యిలాంటి ఘట్టాలతో నిండి వుంది. మొన్నటి బొంబాయి కాంగ్రెస్సులో వుర్దూలో కూడా ప్రతికోలు చెయ్యవచ్చునని గాంధీగారు లొంగుబాటు కూడా చూపించివున్నారు.

ఇంతకీ: "ఫలానా భాష సామాన్యభాష" అని చెల్లుతగ్గ నిర్ధారణ [illegible] మే తెలుస్తే దాన్ని నేర్చుకోవలసి [illegible] ఆధూనికల్పనలతో—"సర్వవిషయాలతో—కాంగ్రెస్సుని అడ్డంపెట్టుకుని ప్రచారం చెయ్యవలసినపనిలేదు. సామాన్యభాషతోటే నిర్వహించబడే పనులు కొన్ని వున్నాయి. అవి చేసేవారు వ్యవహారవశాని జడిసి నిద్రాహారాలు మానేసి సా దాన్ని నేర్చుకుంటారు. నేర్చుకోవలసిం దని వారి కెవరూ చెప్పనక్కరలేదు. వద్దన్నా వారు మానరు.

మనదేశంలో యింగ్లీషుభాష తెలవకపోతే మనిషికి చెలామణీ లేదు. అంటే నౌకరీ దొరకదు. స్వతంత్రవృత్తి కూడా సాధ్యపడదు, ప్రపంచకం అంటే యేమిటో తెలవదు. మనం యెవరమూ, [illegible] పూర్వ స్థితిలో వుండేవారో, మనం యెంత యెలా [illegible] యీస్థితిలోకి వచ్చామో, ఎక్కడికి కొట్టుకుపోతున్నామో, చెయ్యవలసిం దేమిటో—యిది కూడా యేమీ బోధపడదు. కనక [illegible] యెవరూ ప్రోత్సహించకపోయినా మనవా రింగ్లీషు నేర్చుకుంటున్నారు. హైదరాబాదురాజ్యంలో వుర్దూకి కూడా కొంతవరకు ఇలాంటి చెలామణే వుంది. కనకనే అక్కడ కూడా మన ఆంధ్రులూ, మహారాష్ట్రులూ, కన్నడులూ, మొదలయినవారూ స్వభాషలకంటే యెక్కువగా వుర్దూ నేర్చుకుంటున్నారు.

హిందీకి అలాంటి పదవి యేది? హిందీలో అలాంటి ప్రేమ యేదీ! అసలు హిందీకి కాంగ్రెసులో నేనా చోటేదీ?

హిందూస్థానీలు పరదేశంలో తమ భాషకి ఆదరం తగ్గిపోతోం దని విచారించాటప్పుడు మన దేశంలోనే మన భాషకి గౌరవం లేకపోవడంమాట మన మెంత విచారించాలీ!

ఈ వ్రజనందనశర్మగారు తెనుగుదేశంలో హిందీవ్యాపించడానికలాంటి సూచనలు చేస్తున్నారో చూశారా?

"ఇంతవరకును జరుగుచున్న ప్రచారపద్ధతులందు మార్పు రావలెను. ఇప్పుడు ప్రతిజిల్లాయందును కేర్పాటు సంస్థలను నియమించుట మన కావశ్యకము"

హైదరాబాదు రాజ్యంలో యెనిమిది జిల్లాల— డబ్బయి లక్షల ఆంధ్రు లున్నారు. అక్కడ తెలుగుపాఠశాలలు వున్నాయా [illegible] అన్నంత తక్కువగా వున్నాయి. బొంబాయిలో, మధ్యరాష్ట్రాలలో, మైసూరురాజ్యంలో, మధుర తంజావూరు మొదలైన దక్షిణజిల్లాలలో, బర్మాలో—ఇంకా అనేకచోట్ల అనేక [illegible] ఆంధ్రు లున్నారు. వారికి తెలుగుపాఠశాలలు లేవు. [illegible] "సంపూర్ణ స్వరాజ్యానికి మొదటి అర్హత మాదే" అని [illegible] చాళుక్యసీమ (సర్కారుల) లోనే తగినన్ని తెనుగు పాఠశాలలు లేవు. ఇలాంటి స్థితిలో మన జిల్లా వొక్కంటికి వొక్కో హిందీమహావిద్యాలయమా?

వ్రజనందనశర్మగారీపనికి యెవరిని నమ్ముకుని వున్నారో [illegible] గురుంచా? మన—ఆప్తతెనుగువారినే.

వారి ధైర్యం చూడండి. "ప్రతిజిల్లాయందును హిందీకి సహాటుపడెడు యభిమానులును, పలుకుబడి గల పెద్దమనుష్యులును దొరకెదరు"ట.

నిజమే. ఇప్పటికూడా వారి యెత్తు లన్నీ సాగుతున్నాయి. మనవారు వారికి పక్క-తాళం వేస్తున్నారు. వారు వెన్ను చరిస్తే గౌరవం అని అభ్రయించుకుని తిరుగుతున్నారు. ఇలాంటివారిని మళ్ళీ వారు ఇలాంటి ప్రకటనలు చెయ్యడంలో తప్పేం!

ఇంతే కాదు. హిందూస్థానీలు మన భాషను చంపడానికి వుచ్చులు పన్నుతూ వుంటే మనవారు వారికి డబ్బు దాఖలు వేసుకుంటున్నారు. ధనస్సులూ, హృదయాలూ సమర్పించుకుంటున్నారు. చివరికి చేతులు కూడా జోడిస్తున్నారు.

మాతృభాషను పోషించుకోకపోవడం వొక ద్రోహం. మాతృభాషను చంపడంలో పరాయి వారికి సాయపడడం—చివరికి వారిని కూడా ప్రోత్సాహం చెయ్యడం మరీ ద్రోహం.

ఆంధ్రజాతీయతకు ఇది కళంకం. మాయని మచ్చ.

కాని, వొకర్ని చూసేనా మాతృభాషాభిమానం చూపించుకోక పోతే దాస్యం తప్ప మనం చెయ్యగలది మరేం వుంది?

పదవికి తగిన జ్ఞానం కలగడం లేదు

అసోసియేటెడ్ ప్రెస్సువార్త.

బెజవాడ పోలీసుశాఖలో కానిస్టేబులుపదవు లెనిమిది ఖాళీ వచ్చాయి. ఈసంగతి పైకి తెలవడం తోటే వాటికోసం వెయ్యి మంది అర్జించి, దరఖాస్తు చేసి, పరీక్షకు హాజరయినారు.

ఆ వెయ్యిమందిలోనూ మెట్రిక్యులేట్లున్నారు. ఇంటర్మీడియేట్లున్నారు. తుదకి గ్రాడ్యుయేట్లు కూడా వున్నారు.

ఆశ్చర్యం అవుతుంది.

గ్రాడ్యుయేట్లు, మొన్న మొన్నటిదాకా పోలీసుఇన్స్పెక్టరు పదవిని కూడా హీనంగా చూసేవారు. అసలు, పోలీసుశాఖ అంటేనే వారికి నిరసం.

పైగా: గ్రాడ్యుయేట్లు కావడంతోనే మనవారిలో చాలా మందికి వొకవిధమైన గర్వం—మత్తత—తలతిరుగుడు—యెదటి వారిని మలకనగా చూసే తేలికబుద్ధి—ఇలాంటి వెన్నో కలుగుతాయి.

అయితే: కాలం వొకటే విధంగా వెళ్లదు.

ఇవాళ గ్రాడ్యుయేట్లనేకులు దారిలో కూచుని బాటసారుల బూట్లుకుని కాలిజోళ్లకు రంగులు పూస్తున్నారు. రిక్షాలు లాగుతున్నారు. కూలిపనులు చేస్తున్నారు. చివరికిలాగ కానిస్టేబులు పదవికి యెగబాకుతున్నారు.

అయితే: కానిస్టేబులుపదవిని మేము నీచంగా చూడడం లేదు. అటువంటిదీ అశాఖ లేదు. రాజ్యాంగరథానికి పోలీసుశాఖకంటే గట్టి మైన వుపకరణం మరొకటి లేదు. వర్ణవ్యవస్థను పట్టుకుని వేలాడుతూ వుండడంవల్ల ప్రపంచకంలోకల్లా వొక్క మన దేశమాత్రమే ఈశాఖను హేయంగా చూస్తోంది. అందుకనుగుణ ప్రతిఫలం మనం అనుభవిస్తూనే వున్నాము.

కాని గ్రాడ్యుయేటు పోలీసుకానిస్టేబులుగా ప్రవర్తించవలసిందేనా?

తమ విద్యాధిక్యతను కూడా మలినపరుచుకుంటూ యీ గ్రాడ్యుయేట్లు యీవుద్యోగాలను అర్థించడానికి కారణం, కళ్ళు మూసుకుంటే నెల తిరిగేటప్పటికి ఇరవై రూపాయలు చేతిలో పడతాయనీ. ప్రమోషన్లు వుంటాయనీ. గ్రాడ్యుయేట్లు కనక చివరికి జిల్లాసూపరింటెండెంటుపదవి దాకా పైకెక్క-వచ్చు ననీ. ఇదీ యెత్తు.

పరిశ్రమలకు పూనుకున్నా—వర్తకం ప్రారంభించినా—చివరికి వ్యవసాయంలో దిగినా కనీసం తేనా పెట్టుబడి వుండాలి. ఉన్నా మొదటినెలలోనే లాభం దొరకదు. దొరక్కపోతే, గ్రాడ్యుయేట్లయేటప్పటికే మన యువకులకు కావడేసి పిల్లలు కదా మరి సంసారం యెలా జరుగుతుంది?

అసలు మనవారికి స్వతంత్రకల్పనమే తక్కువ. ఉన్న చోట చొరవా. దీక్షా, ఏకాగ్రతా వుండవు. ఇంతేత ఎంతెంతలేని తెలివితేటలూ అడవిలో కాసిన వెన్నెల అయిపోతున్నాయి.

పైగా; మనవారికి కానిస్టేబులుపదవి కూడా వొక వుద్యోగంలోనే లెక్క. వృత్తి అంటే హీనం అని నమ్మకం. ఇదే లేకపోతే ఉద్యోగాలు లేక అల్లాడుతూ వున్న విద్యాధికులగు మన యువకులు ఎన్ని కొత్తవిషయాలు కనిపెట్టివుండరూ? దేశీయపరిశ్రమల నెంత ముందుకు తెచ్చి వుండరూ?

ప్రపంచప్రవృత్తిని చక్కగాబోధించే ఇంగ్లీషు చదువునుకూడా మన యువకులు కళ్ళు తెరవకపోతే యిక 'పవిత్రోద్యమాలు' వస్తే మాత్రం మనకేం పుష్టి?

బంగారంలాంటి అవకాశం

ఒకటా రెండా?

సత్యమూర్తిగారు,

డాక్టరు సుబ్బరాయన్‌గారి మంత్రాంగంలో తమ తంత్రాంగం కలిపి ఆంధ్రవిశ్వవిద్యాలయానికి పెద్ద విఘాతాలు కొన్ని రాకుండా చేశారు.

ఆసందర్భంలోనే రాయలసీమవారిని పుల్లవిరుపుమాటలతో మనలో నుంచి విడదీసి నేటికి కూడా కలవకుండా చేస్తున్నారు.

ఉత్కలయువకుల పేరాసలకు పదును పెట్టి, "గంజాంజిల్లా అంతా ఉత్కలరాష్ట్రంలో కలిసే దాకా మీరు నిద్రపోవద్దని" పురికొల్పించి వచ్చారు.

ఒకప్పుడు ఆంధ్రత్వాన్ని పురస్కరించుకొని శ్రీ సామి వెంకటాచలంశెట్టిగారిమీద కొన్ని నిందలు వేశారు.

నేటికి కూడా, వారు, తిలయునప్పుడెల్లా—తిలు కలిగించుకుని కూడా మనకి అపకారాలు చేస్తూనే వున్నారు.

కాని మన ప్రముఖులకు అభిమానం లేకపోయింది. సత్యమూర్తిగారంటే వారికేదో భయం లేకపోతే, అంతవాడు లేడని గుడ్డినమ్మ

కం. ఇదీ కాకపోతే సంక్షుభ్దంగా వచ్చినప్పుడు తట్టుకుని నిలవడానికి చాలేటంతటి ధైర్యం లేకపోవడం.

ఇంచేతే మనవారు బుద్ధిపూర్వకంగా—నిద్రాహారాలు మాని—నానా అవస్థలూ పడి—అంతరాత్మకి కూడా ద్రోహం చేసుకుని మొన్నటి అసెంబ్లీయెన్నికల్లో సత్యమూర్తిగారికి పట్టం కట్టారు.

అప్పుడు, మేము, వారికి వోటుచెయ్యడం అంటే మనం ఆత్మహత్య చేసుకోవడమే అని రాస్తే మనవాళ్ళ కొందరు మమ్మల్ని హేళన చేశారు. "సత్యమూర్తికంటే తగినవాడేడీ?" అని వురిమి కూడా చూశారు.

దాని ఫలం ఇప్పు డనుభవానికి వచ్చింది. మన కాంగ్రెస్సు ప్రముఖులకు కూడా కొందరికి వల్లగుండెలకు బల్లెపుపోటు తగిలినట్టు తహతహ పుట్టింది.

చెన్నపట్నంలో మనకి స్థానం వుందా లేదా అంటే అది మన పురుషకారాన్ని పట్టి వుంటుంది.

ఆంధ్రుల్లో ఆంధ్రత్వం వుంటే మద్రాసులో ఆంధ్రులకు చోటు లేకుండా చెయ్యడానికి సృష్టికర్తకి కూడా సత్తా లేదు.

కాని, సత్యమూర్తిగారు, మద్రాసులో ఆంధ్రులకు చోటు లేదని ఇప్పుడు—ఈక్షణంలో అనడం మనకి చాలా మంచి దయింది.

ఏమంటే? కొద్దిమాసాల్లోనే రాష్ట్రీయశాసనసభలకు ఎన్నికలు వస్తున్నాయి. సత్యమూర్తిగారు అప్పటిదాకా గుట్టుగా వుండి ఆ యెన్నికలు జరిగాక—మన వోట్లతో తాము విజయంపొందాక యీమాట అంటే—యీప్రయత్నం చేస్తే మనకి యిక గతేదీ? ప్రధానమంత్రిగా పనిచెయ్యా లని వారి వుద్దేశం. అదే నెరవేరితే యిక మనకి నిలవ నీడ యెక్కడా?

నిజం చెప్పవలసివస్తే సత్యమూర్తిగా రిప్పుడు చాలా తెలివి తక్కువగా ప్రవర్తించారు. అది వారి కపకారం అయినా వుపకారం అయినా మనకి మాత్రం వొక గొప్ప సందేశం యిచ్చింది.

చాలా సంతోషం. సత్యమూర్తిగారికి మేము ప్రశంసలు అందచేస్తున్నాము.

కాని—మనవా రిప్పుడేనా ఆంధ్రాభిమానం నిలుపుకుంటారా నిలుపుకోరా?

మీ తాతగారి సొమ్ము కాదు

చెన్నపట్నం, పనక, యెప్పుడో ఆంధ్రరాజు లిచ్చిందే అనే చారిత్రికాంశం జ్ఞాపకం చేసుకుని మేమిప్పుడు పొంగిపోము. ఇవాళ చెన్నపట్నంలో అరవలసంఖ్య కంటే ఆంధ్రులసంఖ్య తక్కువ వుందంటే మేము కుంగిపోము.

ఇవి సామాన్యవిషయాలు.

సత్యమూర్తిగారు తాము చదువుకున్న లా కొంచెం జ్ఞాపకంచేసుకుంటే చెన్నపట్నంమీద అరవల కెంత అధికారం వుందో ఆంధ్రులకూ అంత అధికారమూ వుండడం తెలిసివస్తుంది. ఇంతే కాదు. కన్నడులకూ, మలయాళీలకూ, ఇంకా కొందరికి కూడా అంత అధికారమే వుంది చెన్నపట్నంమీద.

ఎంచేతనంటే? చెన్నపట్నం ప్రెసిడెన్సీ కంతటికీ రాజధాని నగరం. ప్రతిజిల్లాకీ, ప్రతీ తాలూకాకీ ప్రతీ గ్రామానికీ—దివరికి నాలుగుకొంప లుండే ప్రతిగూడేనికీ గూడా చెన్నపట్నంతో దృఢమైన బంధం వుంది.

ఇలాంటిదే. లేకపోతే అరవలు మాత్రం మద్రాసులో యెందు కెక్కువ వుంటారూ? మద్రాసులో వున్నంతమంది అరవలు తంజావూరిలో లేరం? మధురలో లేరం? మరో తమిళనగరంలో లేరం?

మద్రాసుకి అలాంటి వసతే లేకపోతే తా మెక్కడ వుండవలసినవారో సత్యమూర్తిగా రేమేనా యెరుగుదురా?

ప్రెసిడెన్సీ ఆదాయంలో సగం తెనుగుజిల్లాలనుంచే వస్తోంది. మద్రాసులో వున్న హిందూవర్తకులలో పెద్ద సంఖ్య తెనుగువారిదే; కాని—హైకోర్టులో సగం పని తెనుగువారిదే అయినా తెనుగు వకీళ్లు నిన్నటిదాకా లేక పోయారు. ఇప్పు డున్నవారి కేనా తాము ఆంధ్రుల మనే భావం చాలా తక్కువ డిగ్రీలో వుంది. ఆఫీసుల విషయంలో కూడా తెనుగువా రిలాంటి చేతగాని తనమే చూపించారు. లేకపోతే సత్యమూర్తిగా రిలాంటి అంక లివ్వవలసివచ్చేదా?

అసలు కళ్ళు తెరిచిం దన్న కాంగ్రెస్సులో వున్న ఆంధ్రులకేనా ఆలోచనా, దూరదృష్టీ చాలా హీనస్థితిలోనే వున్నాయి. లేకపోతే అరవలు కాంగ్రెస్సుకి మద్రాసులో భవనం నిర్మించుకుంటూ వుంటే ఆంధ్రులు బెజవాడలో యెందుకు నిర్మించుకుంటారూ? ఏపూర్వపుణ్యావశంవల్లనో ఆంధ్రరాష్ట్రీయకాంగ్రెస్సు కమిటీని ప్రకాశంగారు మద్రాసు తీసుకు పడితే బెజవాడవా రిప్పుడెందుకు అల్లరి ప్రారంభిస్తారూ?

తెనుగువారివిషయంలో తాము చేస్తూ వున్న లౌక్యం అంతా నిరాటంకంగా కొనసాగుతూ వుండడంవల్ల సత్యమూర్తిగారి ప్రజ్ఞ యిలా నవనవలాడుతోంది. దీనికి సాయం యిప్పుడు కాంగ్రెస్సు అధ్యక్షులు మద్రాసునుగురించి ఆందోళనం చెయ్యవద్దని, వెంటనే కట్టిపెట్టవలసిం దనీ మన ప్రకాశంగారికి హుకుం జారీ చేశారు. దీనిమీద మనవారు చప్పచప్పగా వూరుకుంటారు. సందేహం లేదు; కాని అరవలు వూరుకోరు. వారు కార్యవాదులు. సత్యమూర్తిగారు, రాజగోపాలాచారిగారూ యిదివరకే కాంగ్రెస్సులో ప్రముఖులై వున్నారు. వారి మాట వినిపించినట్టు రాజేంద్రప్రసాదు గారికి తెనుగువారి మాట వినిపించదు. మనవాళ్లు అసలు వినిపించనే వినిపించరు కూడానూ.

ఇప్పుడేనా మనవాళ్లు కొంచెం ఆత్మగౌరవం చూపించుకోకపోతే మనకు స్వరాజ్యం కాదు వచ్చేది స్వారాజ్యమే.

సరస్వతీగ్రంథమండలి

కంభంవారి సత్రమువీధి ⁂ రాజమహేంద్రవరము

నవలలు—నవరసభరితములగు నవలలు—ముచ్చటగూర్చు బొమ్మలతో—ముద్దులొలుకు శైలితో బయిండుతో—రెండుమాసముల కొక్క చక్కని నవల. నడుమ నడుమ చిన్నచిన్న అనుబంధగ్రంథములు వెలువడుచుండును. చందాదారులకు ప్రవేశరుసుము రు 0–4–0 చందాదారులు ఒకేసారి రు 7–8–0 ను ముందుగా పంపినచో వరుసగా ఆరుపుస్తకములు అన్‌రిజిష్టర్డు పార్శిలుగా పంపుదుము.

ఇంతవరకు వెలువడిన గ్రంథములు

11	ప్రేమసుందరి	1	8	0
12	చోరశిఖామణి	1	8	0
13	లక్ష్మీప్రసాదము	1	8	0
14	హత్యారహస్యము	1	8	0
15	ఫాస్టు (1 భాగము)	1	8	0
16	ఫాస్టు (2 వ భాగము)	1	8	0
17	కుముద్వతి	1	8	0
18	చిన్నకోడలు	1	8	0
19	రహస్యభేదనము	1	8	0
20	[illegible] హాగడము	1	8	0
21	మణిహారము	1	8	0
22	మొగలాయిదర్బారు (1 వ భాగము)	1	8	0
23	ఘటనాచక్రము	1	8	0
24	రాజసుందరి	1	8	0
25	కుంకుమభరణి	1	8	0
26	జాగిలము	1	8	0
27	మొగలాయిదర్బారు (2 వ భాగము)	1	8	0
28	సరస్వతి	1	8	0
29	ఆనందాభాయి	1	8	0
30	హత్యాన్వేషణము	1	8	0
31	మొగలాయిదర్బారు (3 వ భాగము)	1	8	0
32	XoX	1	8	0
33	మొగలాయిదర్బారు (4 వ భాగము)	1	8	0
34	కోహెనూరు	1	8	0
35	ఆటీన్‌మణేలా	1	8	0
36	అపరిచిత	1	8	0
37	అంతఃపురము 1 భా॥	1	8	0
38	అంతఃపురము 2 భా॥	1	8	0
39	అగ్రహారము	1	8	0
40	ఛిన్నహస్తము 1 భా॥	1	8	0
41	ఛిన్నహస్తము 2 భా॥	1	8	0
42	కంకణరహస్యము	1	8	0
43	సంజీవి 1 భా॥	1	8	0
44	సంజీవి 2 భా॥	1	8	0
45	వజ్రరాణి	1	8	0
46	హత్యాభ్రమ	1	8	0
47	కాశీఖండము	1	8	0
48	సేవాశ్రమము 1 భా॥	1	8	0
49	సేవాశ్రమము 2 భా॥	1	8	0
50	దాసీకన్య	1	8	0

అనుబంధములు

1	మృత్యురంగిణి	0	12	0
2	అభాగిని	0	12	0
3	భస్మవేషి	0	12	0
4	పిసురుని యువ దేశములు	1	0	0
5	కాంచనమాల	1	0	0
6	సీమంతిని	1	0	0
7	సుశీల	1	0	0
8	శశిరేఖ	1	0	0
9	యమునాబాయి	1	0	0
10	శ్యామల	1	0	0
11	కాంతంకథలు (చిన్నకథలు)	1	0	0
12	కాలసర్పి	1	0	0
13	భారతకథాసారం	1	0	0
14	కథాకల్పవల్లి (చిన్నకథలు)	1	0	0
15	అరక్షణీయ	1	0	0
16	మాధవి	1	0	0
17	లలిత	1	0	0
18	పెండ్లికండ	1	0	0
19	కథావళి	1	0	0
20	నాలుగుకథలు	1	0	0
21	నీతిప్రబోధిక	1	0	0
22	ఆదర్శము 1 భా॥	0	12	0
23	ఉదంకుడు	0	12	0
24	భేతాళకథలు	0	12	0

నాటకములు

1	మార్కండేయ	0	12	0
2	అహల్యాశాపవిమోచనము	0	12	0
3	మేవారుపతనము	1	0	0
4	వరమాల	1	0	0
5	షాజహాను	1	0	0
6	నూర్జహాను	1	0	0
7	దుర్గాదాసు	1	0	0
8	చంద్రగుప్త	1	0	0
9	దంపతులు	1	0	0
10	విజయవిజయం	1	0	0
11	భక్తకుచేల	1	0	0

వస్తుగుణప్రకాశిక మాదిరి పేజీ.

కసివింద:—కాసమర్దః—Cassia Sophera C. Occidentalis Senna Sophera.

గుణసంజ్ఞ—కాసారిః—దగ్గును కొట్టునది.

స్వరూపము కసివింద చెట్టు రమారమి రెండు గజముల యెత్తువరకును పెరుగును. ఆకులు మూడంగుళముల పొడవు గలిగి రెండంగుళముల వెడల్పు గలిగి మిరప యాకులను బోలియుండును. దీని కాయ లులవకాయల యాకృతిని బోలి సన్నముగా నైదారంగుళముల పొడవుగా నుండును. దీని పూవులు పసుపుపచ్చరంగు గలిగి యుండును. ఇది యాంధ్ర దేశమునందంతటను పెరుగును. ఇది కొన్ని స్థలములలో అడవిగా పెరుగును. దీనియొక్క వేరు, ఆకులు, గింజలును, పూవులును గూడ యుపయుక్తమైనవిగా నున్నవి.

గుణములు ఇది మిక్కిలి చేదురుచియు, కొంచెము తీపి రుచియు గలిగి యుండును. కఫమును, వాతమును కొట్టును. మిక్కిలి అతిశయముగా పైత్యమును శమింపజేయును. వచనకారి. కంఠమును శోధించును. ఉష్ణవీర్యము గలది. విపాకమున కారపు రుచిగ మారును. అజీర్ణమును, దగ్గులను హరించును. మొత్తమున నిది త్రిదోషహర ద్రవ్యము

ప్రయోగములు శ్వాసకును, ఎక్కిళ్ళకును:—కసివిందాకు కషాయము లోనికిచ్చిన ఎక్కిళ్లు, శ్వాసరోగములు శమించును. దీని నిజరసమును దీసి సేవించిన దగ్గులు కట్టును. (చరకము)

తామర, కిటిభమను కుష్ఠుకు:—కసివింద వేరును సౌవీరమును కలిపి నూరి పైన లేపనము జేసిన దద్రులు, కిటిభమను కుష్ఠము హరించును.

తేలువిషమునకు:—కసివింద వేరు నోటిలో పెట్టుకొని కొంచెము నమలి తేలుకుట్టినవాని చెవిలో నూదిన తేలువిషము దిగును. (చక్రదత్త).

వాతజ శ్లీపదము (బోదకాలునకు):—కసివింద వేరు ముదగా నూరి ఆవునేతితో కలిపి త్రాగిన త్వరలో శ్లీపదము తగ్గును. (వంగసేన).

గ్రామ్యప్రయోగములు నేత్రరోగములకు:—కసివిందాకులు ఆముదమున వెచ్చచేసి కంటికి కట్టిన కంటి బాధలు తగ్గును. ఆకుల రసము కంటిలో వేసిన కొంచెము మండును. కండ్ల కలక, దురదలు తగ్గును.

గజ్జికి:—ఆకుల రసము వంటికి పూసినచో చిడుములు తగ్గును.

గాయములకు:—పసుపును కసివిందాకును మెత్తగా నూరి గాయముల పైన వేసి కట్టు కట్టిన మానును. తేనెలో ఆకుల రసమును, పటికపంచదార పొడియు కలిపి నాకిన కఫ్ఫి దగ్గులు కట్టును.

తామరకు:—నిమ్మపండు రసములో వేరు అరగదీసి తామరకు రాసిన పోవును.

అతిమూత్రమునకు:—కసివింద విత్తులును, కాసరవిత్తులును మెత్తగా నూరి పాలలో కలిపి త్రాగిన అతిమూత్రము కట్టును.

వాతనొప్పులకు:—2 సేర్ల కసివిందాకు రసము, ఒక తవ్వెడు దిగువాయి నూనెయు కలిపి నూనె మిగులునటుల కాచి, వాతనొప్పులకును, పక్షవాతనొప్పులకును రాసిన నొప్పులు శమించును.

కసివింద కాయల కూరకు:—లేతగానుండు కసివింద కాయలు కూరవండుకొని తినిన శ్వాసకాసలు హరించును. వాతము శమించును. ఆకుల కూరకు గూడ నీగుణము కలదు. మిక్కిలి పైత్యమును జేయును. దీని యాకుల రసము వెన్నతో కలిపి మర్దనా చేసిన పక్షవాతములు తగ్గును. నరముల బలహీనత తగ్గును.

నవీన వైద్యక మతము. ఈ చెట్టుయొక్క అన్ని భాగములును విరేచనము చేయును. ఇది రసాయన ద్రవ్యము. కఫమును వెడలించును. కోరింత దగ్గులకును, ఉబ్బసములకును గూడ నిది పనిచేయును. దీని గింజలు విరేచనమును చేయును. దీని గింజల చూర్ణము చనుబాలతో నూరి చంటిపిల్లలకు పట్టిన బాలపాప చిన్నెలు తగ్గును. దీని వేరు విషమజ్వరములను హరించును. ఇది తామరలను తగ్గించును. (Materia medica of India 201 Page)

గంధర్వకళ

రక్తపుష్టి, వీర్యవృద్ధి, నరములకు బిగి కలిగించు తియ్యని లేహ్యము

అనేకులకు మరల మగతనము కలిగించి మెప్పుపొందినది

గంధర్వకళ—యౌవనము సంఘటించును. శుక్లనష్టము కట్టును. పుంస్త్వము పెంపుచేయును. కామోద్రేకము కలిగించును. సంభోగశక్తి హెచ్చుచేయును. మనోల్లాసము కూర్చును. ఆనందము కలిగించును: ప్రమేహములను జయించును.

కీళ్ళనొప్పులు, దురదలు, తిమ్మిరలు, పోనాడుటలో గంధర్వకళ ప్రత్యేకశక్తికలది. నవామేహములమీద ఇది చేయు పని అసాధారణమైనది. దీనిని ఎప్పుడును సేవించుచుండినచో ముసలితనము కనబడదు. ఏ వ్యాధులును చేరవు. ఇది బాలెంతరాండ్రకును చాల మేలుచేయును, వారి శరీరములకు పూర్వపుబిగి కలిగించును.

పౌను రు 8—0—0

మలయచందనము

సెగరోగమునకు పేరుపొందిన ఔషధము

పోటీలలో నెగ్గినది. నకళ్ళను చూచి మోసపోకుడు !

ఈ క్రూరవ్యాధివలన బాధపడువారికి మా మలయచందనము నాలుగువందల యేండ్లనుండి గురుపరంపరగా వాడబడుచున్నది. ఇది సంస్థానములయందును రాజకుటుంబములయందును వాడుటకు కనిపెట్టబడినది. కావునసే పథ్యము లేదు. పిదికారీతో పనిలేదు. సెగరోగము తగిలినట్లు, మందు పుచ్చుకొనుచున్నట్లు యెవరి తెలియకూడదంటే మా మలయచందన మొక్కటే అందుకు తగినది. నకళ్లు బయలుదేరుచున్నవి. పరిశీలించకుండ ఏ యౌషధమును పుచ్చుకోవద్దు. గంధర్వఫార్మసీవారి మలయచందనమే కావలె నని కోరుడు. అనేక వైద్యులు సొంతమందులను విడిచి దీనిని వాడి విజయము, బహుమతులు పొందుచున్నారు. మూడుపూటలలో గుణమిచ్చును. ఎరుపు, తెలుపు, పచ్చసెగలకు ఇది రామబాణము. రస విష గంధకములు చేరని మూలికాయోగము. ఇక్కడకు అక్కడకు పరుగెత్తక నేడే మాకు వ్రాయుడు.

డబ్బీ 2—4—0 దీని కనుపానము చందనతైలము ఔన్సు 8—0—0 రెండును ఖర్చులతో 6—0—0.

నాగరఖండము

అజీర్ణములకు శూలలకు, పరిణామశూలకు చాల మంచిది. ఆకలిలేకపోవుట, కడుపుఉబ్బరము, నొప్పి, నోట నీళ్లూరుట కడుపులో మంట, పొత్తికడుపులో పోటు, కండ్లమంట, ఓకిరింత, వాంతులు, పుల్లత్రేనుపులు, భస్మిక, అరుచి—వీటిని త్వరగా తగ్గించును. విడువకుండ ఒక్కపౌను సేవించినచో ఎట్టి గురుపదార్థమైనను సులభముగా జీర్ణమై, మరల ఆకలి కరకరలాడును. రక్తపుష్టి కలిగించును.

పౌను రు 3—0—0.

గంధర్వఫార్మసీ—ఇన్నిస్‌పేట, రాజమండ్రి

Reg. N. M. 3048 PRABUDDHANDHRA

ఆధునికాంధ్రవాఙ్మయము

మా వద్ద నవీనకవుల గ్రంథాలన్నీ దొరకును. రూపాయకు తక్కువ ఖరీదు పుస్తకాలు వి.పి.గా పంపము. పోస్టుఖర్చులు కొనువారే భరించాలి.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

వీరపూజ—చరిత్ర	౦	౧౨
రక్షాబంధనము—డిటెక్టివ్ నవల	౧	౦
శ్మశానవాటిక—డిటెక్టివ్ నవల	౦	౧౨
మిథునానురాగము—చారిత్రికనవల	౧	౦
అనాథబాలిక—సాంసారికనవల	౦	౬
వారకాంత—నాటకము	౦	౧౨
విజయనగరరాజుల కథలు	౦	౨
చిత్తూరురాజుల కథలు	౦	౩
డిల్లీచక్రవర్తుల కథలు	౦	౩
గోల్కొండనవాబుల కథలు	౦	౨
శృంఖల—విమర్శగ్రంథము	౦	౧౨

డా. చిలుకూరి నారాయణరావుగారివి

జర్మనీదేశపు విద్యావిధానము	౧	౦
అంబ—లేక మొండిశిఖండి—నాటకము	౧	౪
సంస్కృతలోకోక్తులు	౧	౦
అశ్వత్థామ-అచ్చి—౨ నాటకాలు	౦	౧౨
అశోకుని ధర్మశాసనములు	౨	౦
ఉమర్ ఖయ్యామ్—రుబాయత్	౦	౮
ఉపనిషత్తులు	౦	౬

చింతా దీక్షితులుగారివి

శబరి-కోతినాటకము	౧	౦
ఏకాదశి—౧౧ చిన్నకథలు	౦	౧౨
పరిణామవాదము—తన్నిదర్శనములు	౦	౧౨

గుడిపాటి వేంకటాచలంగారివి

మాకొద్దీతెల్లదొరతనము / మైత్రమిట్లా కాళింది	౦	౧౨
బిడ్డలశిక్షణ	౦	౮

నోరి నరసింహశాస్త్రిగారివి

గీతమాలిక	౦	౧౨
సోమనాథ విజయము	౦	౧౨
భాగవతావతరణము	౦	౮

జనమంచి వేంకటరామయ్యగారివి

నవకుసుమాంజలి—ఖండకావ్యసంపుటి	౧	౪
మాలతీమాధవము—నాటకము	౦	౧౨
రాజశేఖరుసివిద్ధసాలభంజిక నాటకము	౦	౪

శ్రీపాద కామేశ్వరరావుగారివి

చంద్రగుప్త	నాటకము	౧	౪
భారతమణి	డిటో	౧	౦
రాణాప్రతాపసింహ	డిటో	౧	౪
శివాజీశీలము	డిటో	౧	౪
లీలావతీసులోచనము	డిటో	౧	౦
బిల్వమంగళ	డిటో	౧	౦
శ్రీమాధవాచార్యవిద్యారణ్య		౧	౦
చిత్తవృత్తి	డిటో	౧	౦
ఒకపెగ్గు	డిటో	౧	౦
పునర్వివాహము	డిటో	౧	౦
తగినశాస్తి	డిటో	౧	౦
సంభాజీనిర్యాణము	డిటో	౧	౦
కళాపాహాడ్	డిటో	౧	౦
సాహిత్యమీమాంసవిమర్శగ్రంధము		౧	౮
నాటకవిమర్శ	డిటో	౨	౦
కొత్తల్లుడు	ప్రహసనము	౦	౪
పిసినిగొట్టు	డిటో	౦	౪
జగన్నాథమాహాత్మ్యము—ప్రబంధము		౦	౧౨

బరంపురం కళాప్రచారక సమితివారివి

రాయబారము—మొదటిసంపుటము	౧	౦

పూలతోట గ్రంథమాలవారివి

వేయిస్తంభాలగుడి శాసనము	౨	౦
మల్లికార్జునరావు, సాంఘికనవల	౦	౧౦

మల్లంపల్లి సోమశేఖరశర్మగారివి

అమరావతీస్తూపము	౦	౧౨

విశ్వనాథ సత్యనారాయణగారివి

వేనరాజు	౧	౦
అనార్కలీ	౧	౦
కిన్నెరసాని పాటలు	౧	౦
ఆంధ్రప్రశస్తి	౧	౦
ఏకవీర	౧	౦

మండపాక పార్వతీశ్వరశాస్త్రిగారివి

పాలవెల్లి	౦	౮
తేనెపట్టు	౦	౮

ఉదంకుడు	౦	౧౨
విరిసెజ్జ	౦	౮

దిగవల్లి వేంకటశివరావుగారివి

ఇంగ్లీషుతెనుగుపారిభాషికనిఘంటువు	౨	౮
ఆధునికళాస్వరాజ్యం (పాదాప్రతి)	[illegible]	౮
సహకారవసునిలయోద్యమము	౧	౦
భారతదేశస్థితిగతులు	౦	౨

బసవరాజు అప్పారావుగారివి

గీతములు	౦	౮

విజ్ఞానచంద్రికామండలివారివి

లక్ష్మణరాయవ్యాసావళి ౧ భాగము	౨	౦
వృక్షశాస్త్రము	౨	౪
పాతాళభైరవి	౧	౪
రాయమాయుద్ధం	౧	౪

కందుకూరి వీరేశలింగంపంతులుగారి స్వీయ

చరిత్ర ౨ భాగము	౧	౧౦
అమెరికాసంయుక్తరాష్ట్రములు	౧	౮
అల్లాహోఅక్బరు	౧	౧౪
దక్షిణాఫ్రికా	౨	౦
హిందూమహాయుగము	౧	౪
హైందవచక్రవర్తుల జీవితములు	౦	౪
తురుష్కప్రజాస్వామికము	౧	౦

జయంతిపురం జమీందారుగారివి

భారతదేశపురైల్లు	౦	౧

పురాణం సూరిశాస్త్రిగారివి

నాట్యోత్పలము	౧	౦
నాట్యాలోకము	౧	౦
విమర్శపారిజాతము	౧	౦
ఆంధ్రనాటకసంస్కరణము	౦	౪

వలయువారు : కలాభివర్ధని పరిషత్తు. కలబరగి వారి యింట్లో, ఇన్నిసుపేట రాజమండ్రి అని రాసికోవాలి.

రాజమహేంద్రవరం : శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారి సరస్వతీ పవర్ ప్రెస్ నందు ముద్రితమై
[illegible] ప్రకటింపబడినది. ౯౪౧౦—౧౯౩౫